కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : మంగళవారం 24 సెప్టెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 173, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## కామన్వెల్త్ సభ్యురాలిగా పురందేశ్వరి



న్యూఢిల్లీ సెప్టెంబర్ 23(నిఘా న్యూస్) బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ) ఇండియా రీజియన్ ప్రతినిధిగా కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ సభ్యురాలిగా నామినేట్ అయ్యారు. ఈమేరకు లోక్‌సభ స్పీకర్ ఓ బిర్లా ఉత్తర్వులు ఇచ్చారు. 2026 చివరి వరకు ఈ నియామకం వర్తిస్తుంది. సిపిఎ ఇండియా రీజియన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలుగానే కాకుండా మహిళా పార్లమెంటేరియన్ల, స్టీరింగ్ కమిటీకి చైర్ పర్సన్‌గా కూడా ఆమె వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## నటుడు మహేష్ 50 లక్షల విరాళం

సిఎం రేవంత్‌తో మహేశ్ దంపతుల భేటీ

2



# వన్ స్టేట్ డిజిటల్ కార్డు

### కుటుంబ డిజిటల్ కార్డుల జారీకి కార్యాచరణ

పైలెట్ ప్రాజెక్టుగా ప్రతి నియోజకవర్గంలో ఓ గ్రామం

ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం ఆదేశాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 23(నిఘా న్యూస్) రాష్ట్రంలో కుటుంబ డిజిటల్ కార్డుల జారీకి కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. డిజిటల్ కార్డులపై మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్‌రెడ్డితో కలిసి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులతో సీఎం సవిక్ష నిర్వహించారు. కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం ప్రతి నియోజకవర్గంలోని ఒక పట్టణం, ఓ గ్రామంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. 'వన్ స్టేట్ వన్ డిజిటల్ కార్డు' విధానం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రేషన్, ఆరోగ్య సేవలతోపాటు సంక్షేమ పథకాలన్నీ ఒకే కార్డు ద్వారా అమలు చేసేలా ప్రణాళిక చేస్తోంది. కుటుంబ డిజిటల్ కార్డు ద్వారా రాష్ట్రంలో ఎక్కడ్కైనా సంక్షేమ పథకాలు పొందేలా ప్రణాళికలు వేయాలని సీఎం సూచించారు. డిజిటల్ కార్డులో కుటుంబ సభ్యులందరి హెల్త్ ప్రొఫైల్ పొందుపరిచి, దాని ద్వారానే ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అర్హులందరికీ కుటుంబ డిజిటల్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని, దీని కోసం జిల్లాల వారీగా ప్రత్యేక వ్యవస్థ ఉండాలని సీఎం సూచించారు. రాజస్థాన్, హరియాణా, కర్ణాటక వంటి రాష్ట్రాలలో అమల్లో ఉన్న విధానాలను అధ్యయనం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# కుల గణన వ్యతిరేకి... ప్రధాని మోడీ

### బహుజనులు వారి హక్కులు పొందడం బీజేపీకి ఇష్టం లేదు



సమగ్ర కులగణనతో ప్రతీ వర్గానికి హక్కులు, వాటా న్యాయం జరిగే వరకూ ఆగబోము

రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తాం

కేంద్రం ఎన్ని ప్రచారాలను చేసినా రిజర్వేషన్లను కాపాడుకుంటాం

భాజపా బహుజన వ్యతిరేకి అంటూ రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్): కులగణన పేరు చెప్పడానికే ప్రధాని భయపడు తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపాపై మండిపడ్డారు. భాజపా బహుజన వ్యతిరేకి ఆయన ఆరోపించారు. కేంద్రం తమకు వ్యతిరేకంగా ఎన్ని ప్రచారాలు చేసినా రిజర్వేషన్లను కాపాడుకుం టామన్నారు. బహుజనులు వారి హక్కులను పొందడం బహుశా ఇష్టం లేదేమోనని సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. బహుజన వ్యతిరేక భాజపా ఎన్ని అబద్దాలు వ్యాప్తి చేసినా- రిజర్వేషన్లకు నష్టం జరగనివ్వం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించి సమగ్ర కులగణన జరిపి ప్రతీ వర్గానికి హక్కులు, వాటా, న్యాయం జరిగేవరకు ఆగబోము' అని రాహుల్ అన్నారు. కులగణన అనేది దేశంలోని రాజకీయ సమస్య మాత్రమే కాదని, వెనక బడిన వర్గాల వారికి న్యాయం చేయడమే తన జీవిత లక్ష్య మని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఇప్పటికే పలు మార్లు రిజర్వేషన్ల గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. ఇటీవల అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ రిజర్వేషన్ల అంశంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ప్రస్తుతం భారత్‌లో ఆదివాసీలు, దళితులు, ఓబీసీలకు సరైన ప్రాధాన్యం దక్కడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. అప్పటివరకు అభివృద్ధిలో వారి భాగస్వామ్యం అం తంత మాత్రంగానే ఉందన్నారు. దేశంలో అన్ని వర్గాల వారికీ పారదర్శకంగా అవకాశాలు లభించే పరిస్థితులు వచ్చిన తర్వాతే రిజర్వేషన్ల రద్దు గురించి తమ పార్టీ ఆలోచిస్తుందని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రాహుల్‌పై విమర్శలు వచ్చాయి. దీంతో ఆయన తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిరది.




అంగట్లో అమ్ముడు పోతున్న...

# యూట్యూబ్ వ్యూస్

### చట్టబద్ధంగా పనిచేస్తున్న యూట్యూబ్ ఛానళ్లకు గుర్తింపు

జర్నలిజం విలువలకు కట్టుబడి ఉండాలి

రిజిస్ట్రేషన్ నిబంధనలు పాటించాలి

యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపుపై రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్ సెప్టెంబర్ 23(నిఘా న్యూస్) జర్నలిజం విలువలకు కట్టుబడి, చట్టబద్ధంగా పనిచేస్తున్న యూట్యూబ్ ఛానళ్లను మాత్రమే గుర్తించాలని విడియా అకాడమి నిర్ణయించింది. యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపు అక్రిడిటేషన్ల జారీ, తదితరాలకు, నియమ నిబంధనలు, అనుసరించాల్సిన విధివిధానా లపై, తెలంగాణ విడియా అకాడవి చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రముఖ సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు, యూట్యూబ్ చానెల్స్ నిర్వాహకులు పాల్గొని పలు సూచనలు చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో దాదాపు 50 మంది సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు, యూట్యూబ్ ఛానల్ ప్రతినిధులు వాటి వ్యవస్థాపకులు హాజరయ్యారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్ కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ / బ్రాడ్కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ ఆక్ట్ కింద నమోదు కావటం యూట్యూబ్ ..మిగతా 2లో


# మైనారిటీ పథకాలను రీ స్ట్రక్చర్ చేయాలి

### నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు

ఇమామ్‌లకు 10 వేలు, మౌజన్‌లకు 5 వేల గౌరవ వేతనం

మైనార్టీ సంక్షేమ శాఖపై చంద్రబాబు సమీక్ష

అమరావతి సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్) నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఇమామ్‌లకు, మౌజన్‌లకు రూ.10 వేలు, రూ.5 వేలు గౌరవ వేతనం ఇవ్వడానికి సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మైనారిటీలకు లబ్ది జరిగేలా వక్ఫ్ భూముల అభివృద్ధికి సూచనలు చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖపై సీఎం ..మిగతా 2లో



## కర్నూలులో హైకోర్టు బెంచ్

100 ఎకరాల్లో న్యాయ కళాశాల

జూనియర్ న్యాయవాదులకు 10 వేల గౌరవ వేతనం


సీఎం చంద్రబాబు సమీక్షలో వెల్లడి

2

# ఎఫ్‌టీఎల్ నిర్ధారించండి

### అప్పటి వరకు కూల్చివేతలు ఆపండి

బాధితుల ఫిర్యాదుతో హైడ్రాను ఆదేశించిన హైకోర్టు



హైదరాబాద్, సెప్టెంబర్ 23(నిఘా న్యూస్): చెరువులు, నాలాలపై ఆక్రమణలను కూల్చివేస్తూ దూసుకెళ్తున్న హైడ్రాకు తెలంగాణ హైకోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. దుర్గం చెరువు పరిసరాల్లో హైడ్రా కూల్చివేతల పై హైకోర్ట్ స్టే విధించింది. 2014లో జారీ చేసిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై దుర్గం చెరువు పరిసర నివాసితులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు పిటిషన్ దాఖలు చేశారు. ఈ అభ్యంతరాలను ..మిగతా 2లో

# ప్రపంచ ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తున్న భారత్

### అమెరికా అధ్యక్షుడు జో బైడన్ ప్రశంసలు.. భారత్‌కు చెందిన పురాతన వస్తువుల అప్పగింత

ప్రధాని మోడీ పర్యటనలో అమెరికా నిర్ణయం.. క్వాడ్ ఎవరికీ వ్యతిరేకం కాదని మోడీ స్పష్టీకరణ



న్యూఢిల్లీ సెప్టెంబర్ 23(నిఘా న్యూస్) 4 వేల పురాతన వస్తువులను అమెరికా భారత్ కు ఇచ్చేయడానికి సిద్ధమైంది. భారత్ నుంచి అక్రమంగా తరలించిన అత్యంత విలువైన పురాతన వస్తువులను తిరిగిచ్చేందుకు అమెరికా నిర్ణయం తీసుకుంది. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఆ దేశం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో 2 వేలు బీసీఈ 19వేల సీఈ-వరకు అంటే 4వేళ ఏళ్ల పరిధిలోని యాంటిక్విటీస్ ఉన్నాయని భారత్ అధికారులు తెలిపారు. ఇండియాకు రానున్న తూర్పు భారతంలోని టెర్రకోట బొమ్మలు, కళాకృతులు ఇతర ప్రాంతాల్లోని రాతి, లోహ, కలప, ఐవరీ శిల్పాలు త్వరలోనే వీటిని భారత్‌కు తరలించనున్నట్లు విదేశాంగ శాఖ అధికారులు ప్రకటించారు. కాగా క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వాతావరణ మార్పులు, సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించు కోవడమే క్వాడ్ అభిమతం. మేం(క్వాడ్ కూటమి) నిలబడతాం బలపడతాం అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో ఆదివారం జరిగిన క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు. నాలుగేళ్లక్రితం ఇండో-పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, భద్రత వంటి అంశాలతో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ కలిసి క్వాడ్ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే. ఈ కూటమి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో మోదీ, బైడెన్‌తో పాటు ఆస్ట్రేలియా ప్రధాని అల్బనెస్, జపాన్ ప్రధాని కిషిదా పాల్గొన్నారు. క్వాడ్‌కు వ్యతిరేకంగా చైనా ..మిగతా 2లో

# శ్రీలంకలో స్థిరత్వానికి చైనా అండ

### నేను మాంత్రికుడిని కాదు... సాధారణ పౌరుడిని

శ్రీలంక అధ్యక్షుడిగా దిసానాయకే ప్రమాణం

ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడమే కర్తవ్యమని వెల్లడి



కొలంబో సెప్టెంబర్ 23(నిఘా న్యూస్) శ్రీలంకలో నూతనంగా ఎన్నుకైన అధ్యక్షుడు దిసానాయకే సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మార్క్సిస్ట్ పార్టీ లీడర్ అనుర కుమార దిసానాయకే ఆ దేశ అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టారు. సెప్టెంబర్ 21న జరిగిన ఎన్నికల్లో మార్క్సిస్ట్-లీనింగ్ నేషనల్ పీపుల్స్ పవర్ కూటమి అధినేతగా పోటీ చేసిన 55 ఏళ్ల దిసానాయకే మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేను ఓడిరచాడు. శ్రీలంక ఆర్థిక సంక్షోభాన్ని ఒంటరిగా పరిష్కరించుకోలేదని దిసానాయకే అన్నారు. ప్రమాణస్వీకరారం అనంతరం ఆయన మాట్లాడుతూ నేను మాంత్రికుడిని కాదు.. సాధారణ పౌరుడిని అని ముందే చెప్పాను. నాకు తెలిసినవి, తెలియనివి ఉన్నాయి. ఈ ..మిగతా 2లో



## తెలంగాణలో కాంగ్రెస్ గుండాయిజం

### ఇంటి ముందు పటాకులు కాల్చి ఇంట్లోకి విసిరేయడం దారుణం

ఎమ్మెల్యే సునీత ఇంటిపై దాడి నిందితులను శిక్షించాలి

ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

మెదక్ సెప్టెంబర్ 23(నిఘా న్యూస్) ఈ రాష్ట్రంలో ప్రజా పాలన కాదు గూండా రాజ్యం నడుస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల హక్కులను పూర్తిగా కాలరాస్తుందని మండిపడ్డారు. నర్సాపూర్ గోమారంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావు విడియాతో మాట్లాడారు. సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి సునీత లక్ష్మారెడ్డి ఇంటి విరీద కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మొన్న సిద్దిపేటలో నా కార్యాలయం విద దాడి కావచ్చు, హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి విద దాడి కావచ్చు, నిన్న సునీత లక్ష్మారెడ్డి ఇంటి విరీద దాడి కావచ్చు, రాష్ట్రంలో గూండాయిజం రాజ్యాన్ని తలపించే విధంగా పరిపాలన సాగుతుంది అని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణకున్న మంచి పేరును మంటగలిపి, ఈరోజు బీహార్ లాగా తెలంగాణను మారుస్తున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నిన్న సునీతా లక్ష్మారెడ్డి ఇంటివిరీద జరిగిన దాడి కాంగ్రెస్ నాయకత్వం ప్రోత్సాహంతో జరిగిన దాడి అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రెచ్చగొట్టే మాటలు రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలను ప్రతిపక్షాల విరీద దాడి చేసే విధంగా ప్రోత్సహించినట్లు ఉన్నాయి. ఎమ్మెల్యే నివాసంలో లేనప్పుడు ఉద్దేశపూర్వకంగా దాడి చేయాలని, ఎమ్మెల్యే ఇంటి ముందు పటాకులు ..మిగతా 2లో

## పంది కొవ్వుకు 14 వందలైతే... నెయ్యికి నాలుగు వందలే



నెయ్యి కంటే ఖరీదైన పంది కొవ్వును ఎవరు కలుపుతారు

రాగిలో ఎవరైనా బంగారం కలుపుతారా

వైసీపీ లాయర్ పొన్నవోలు వితండ వాదన

2

## ప్రసాద విక్రయశాలల్లో అర్చకుల సంప్రోక్షణ

### తిరుమల ఆలయంలో శాంతిహోమం

పంచగవ్యాలతో శ్రీవారి ఆలయంలో ప్రోక్షణ

స్వచ్ఛమైన నేతితోనే లడ్డూలు.. ఈవో శ్యామలరావు

ప్రధానార్చకుల వివరణ



తిరుమల సెప్టెంబర్ 23(నిఘా న్యూస్) శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం నిర్వహించారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేపట్టారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకంతో అపచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ..మిగతా 2లో

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే సాయం



**మోత్కూరు, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** మోత్కూరు పట్టణం పద్మశాలి కాలనీలో నిరుపేద చేనేత కార్మికుడు బండారు జంగయ్య ఈనెల శనివారం అనారోగ్యంతో మరణించారు. నిరుపేద కుటుంబం అయిన వారిని సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పరామర్శించి బండారు జంగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గూడు లేని వారి కుటుంబానికి పద్మశాలి కులస్తులు రూ.24 వేలు ఆర్థిక సహాయంగా అందించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా.గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి, పోచం కన్నయ్య,జిల్లా రవీందర్, గుండు ప్రసాద్,వంగరి రాములు, వేముల నర్సయ్య,వంగరి యాదగిరి,పెండెం రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 వేల సాయం

### డాక్టర్ లింగాల రమేష్ ఉదారత




**శ్రీకాకుళం, సెప్టెంబరు 23 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం గొల్ల సీతాపురం గ్రామానికి చెందిన బొమ్మాళి బాలరాజు టెక్కలి గ్రామ పంచాయతీలో కాంట్రాక్ట్ ఎలక్ట్రిషన్ గా పనిచేసేవారు. ఇటీవల ఒక ఎలక్ట్రిక్ ఫోల్ ఎక్కి దురదృష్టవశాత్తు కాలు జారి పడిపోవడంతో తలకు గాయమై, చివరకి బ్రెయిన్ డెడ్ అయ్యి, అవయవ దానం చేసి సజీవుడయ్యాడు. ఇతనికి భార్య, చిన్న పాప ఉన్నారు. మృతిని కుటుంబం చాలా నిరుపేద కుటుంబమని తెలుసుకున్న టెక్కలి అభయం యువజన సేవా సంఘం వాళ్ళు సామాజిక స్పృహతో ముందుకు వచ్చి ఆ పేద కుటుంబానికి ఆదుకోవాలనే ఆలోచనతో దాతల సహకారంతో 50 వేల రూపాయలు ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. వీటి లో 10 వేల రూపాయలు ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ లింగాల రమేష్ అందజేసినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాస రావు తెలియజేసారు. అభయం సేవా సంఘం పిలుపు మేరకు స్పందించి తోచిన సహాయం చేసిన ప్రతి ఒక్కదాతకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభయం యువజన సేవా సంఘం అధ్యక్షుడు దేవాది శ్రీనివాసరావు,సెక్రటరీ లాడి కామేశ్వర రావు, ట్రెజరర్ శ్రీనివాస్ బెహర సంఘ సభ్యులు ధర్మవరపు పూర్ణాచారి, పిల్లల రమేష్, అద్దాల వీరభద్రాచారి, ఉంగరాల గోవిందరావు షణ్ముఖ పట్నాయక్, బోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడలో విలీనమైన హర్షగూడ పంచాయతీ



**పహాడీషరీఫ్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** తుక్కుగూడ మున్సిపాలిటీ లో విలీనమైన హర్షగూడను స్వాగతిస్తూ అన్ని రంగాలలో హర్ష కూడా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. మహేశ్వరం మండల పరిధిలో ఉన్న హర్షగూడ గ్రామాన్ని తుక్కుగూడ మున్సిపాలిటీలో విలీన ప్రక్రియ ముగిసినందున అందుకు సంబంధించిన రికార్డులను మహేశ్వరం మండల ఎంపీడీవో శైలజ రెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, కమిషన్ వెంకట్ రామ్ కు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ హర్షగూడను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటాన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ బాబు,కమిషనర్ వెంకట్రామ్, మేనేజర్ పర్వతాలు,సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్,ఆర్ ఐ మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి,కౌన్సిలర్లు కొప్పుల పద్మ శివయ్య, జాపాల భావనా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ మొక్కల పంపిణీ



**అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా సోమవారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ చెవుల స్వప్న ఆధ్వర్యంలో మొక్కలను నాటి ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పసుమాముల కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే

చిలుకానగర్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్): చిల్కానగర్ డివిజన్లోని కళ్యాణ్ పురి మెయిన్ రోడ్డు టర్నింగ్ పాయింట్ హోటల్ నుండి టీచర్స్ కాలనీ వరకు సుమారు 1.5 కిలోమీటర్ల పొడవు సుమారు రెండు కోట్ల 90 లక్షల వ్యయంతో సిఆర్ఎంపి సిసి రోడ్డు పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు.అదేవిధంగా చిల్కానగర్ గవర్నమెంట్ స్కూల్ పక్కన పాండు వీధిలో అదేవిధంగా మస్జిద్ వీధిలో నూతన సిసి రోడ్లను, ఉప్పల్ గౌడ సంఘం స్మశానవాటికలో కాంపౌండ్ వాల్, గేట్, బోరుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో గత మూడు సంవత్సరాల నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ,ప్రజల సౌకర్యార్థం దశలవారీగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చిల్కానగర్ డివిజన్లో ప్రణాళికా బద్ధంగా కార్పొరేటర్ గీతతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరానగర్ మర్రిచెట్టు ప్రాంతంలో బ్లైండ్ కరవ్ కూడా రోడ్డు వెడల్పు చేసి ప్రజలకు సౌకర్యార్థంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ప్రజల అభ్యర్థన మేరకు పలు వీధుల్లో సీవరేజ్ లైన్లు, సిసి రోడ్ల పనులను కూడా



దశలవారీగా పూర్తి చేస్తానని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గీత డివిజన్ ని ప్రణాళిక బద్ధంగా ముందుచూపుతో పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని అభినందించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రోత్బలంతో వారి సహకారంతో డివిజన్ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అభివృద్ధిలో వారి సహకారం నిధుల సేకరణలో వారు చిలుకానగర్ డివిజన్ పై ప్రత్యేక చొరవ చూపించి చిలుకా నగర్ డివిజన్ కి పెద్ద పీఠం వేస్తున్నందుకు వారికి మరొక్కసారి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ నాగేందర్, ఏ.ఈ.రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బి ఆర్ఎస్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు వి.బి.నరసింహ, ఎదుల కొండల్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, కోకుండా జగన్, పల్లె రాజ్ కుమార్, బాణాల నారాయణరెడ్డి, మాస శేఖర్, పిట్టల నరేష్, ఈ రెల్లి రవీందర్ రెడ్డి, జల్లి మోహన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఫోటో బాలు, బాల్ రెడ్డి, రామాంజనేయులు, పరమేష్, రమేష్ గౌడ్, బలరాం, యాదగిరి, పోచయ్య, బాలేందర్ ఎండి.షఫీ, ఎండి.హనీఫ్, ఎండి.గౌస్, నర్సింగ్ నేత, కుమార్, తిరుపతి, బొమ్మల శ్రీకాంత్, ప్రవీణ్, సుందర్, మహమ్మద్, బాబా, రాజు, మహిళ నాయకురాలు షేనాజ్, అనసూయ, కాలనీ, గౌడ సంఘం అసోసియేషన్ సభ్యులు బజార్ జగన్, సూపర్ కృష్ణ,రంగ భాస్కర్, నవీన్, బింగి జగదీష్, పాండు, అల్తాఫ్, వికాస్, శివరామరాజు, రాజు యాదవ్, వివిధ పార్టీల నాయకులు దాసరి కృష్ణ, బురుగుల రమేష్, బాలచందర్, సంగి స్వామి యాదవ్, డాక్టర్ అశోక్, చోటే బస్తీ వాసులు పాల్గొన్నారు.

# రెండు వారాల్లో ఉపాధ్యాయుల నియామకం

### బిజెపి నేతలకు జిల్లా జెసి హామీ

**చిలుకా నగర్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కు బిజెపి చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ వినతి పత్రం అందజేశారు. జాయింట్ కలెక్టర్‌కు సమస్యను వివరించారు. వారు జిల్లా విద్యాశాఖ అధికారి విద్యాశాఖ అధికారిని పిలిపించి మాట్లాడించారు. డిఇఓ విజయ కుమారికి గోనె శ్రీకాంత్ సమస్యను వివరంగా చెప్పారు. ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని విద్యార్థులకు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని చివరి సంవత్సరం పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేక పోయారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని వేంటేనే అవసరమైన ఉపాధ్యాయులను చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలకు కేటాయించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. విద్యాశాఖ అధికారి స్పందించి రెండు వారాల్లో ఇంగ్లీషు, సైన్స్ సబ్జెక్టు టీచర్లు ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గోనె శ్రీకాంత్ తెలిపారు. ఉపాధ్యాయుల కొరత సమస్య పై స్పందించిన జిల్లా జాయింట్



కలెక్టర్ విజయేంధర్ రెడ్డి, డిఇఓ విజయ కుమారి లకు గోనె శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కావాలి నర్సింహ ముదిరాజ్, రాచకొండ శివకుమార్, వైద్యుల వినయ్ రెడ్డి, దత్తసాయి, మడిపడిగే శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, పోలోజు శ్రీనివాస్ చారి, పెరుమాళ్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి.. పెసా కమిటీలు కృషి చేయాలి





### ఐటీడీఏ,ఏపీవో జనరల్ కనక భీమ్ రావు

**ఏటూరు నాగారం, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం ఐటీడీఏ లో సోమవారం జరిగిన సమావేశపు మందిరంలో పెసా జిల్లా కోఆర్డినేటర్ కొముురం ప్రభాకర్ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిధిగా ఏపీఓ జనరల్ కనక భీమ్ రావు హాజరై మాట్లాడారు. ఆదివాసీ గిరిజన సంప్రదాయాల బద్దంగా గ్రామ సభలు నిర్వహించుకొనే అధికారం పెసా కమిటీలకు ఉందన్నారు. అంతేకాకుండా భారత రాజ్యాంగం 5వ, షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి పెసా కమిటీలు కృషి చేయాలని అన్నారు. కాగా షెడ్యూల్ లోని గ్రామ సభ తీర్మాణాలను అమలు చేసే భాద్యత 29 ప్రభుత్వ శాఖల అధికారులకు ఉందని తెలిపారు. కుల ఆచార సంప్రదాయాలను, హక్కులను, చట్టాలను రక్షించుకునే అవకాశం పెసా గ్రామ సభలకు ఉందని భీమ్ రావు తెలిపారు. ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ ఉత్తర్వులను అనుసరించి ఏజెన్సీలో అధికారులు పనిచేయాలని, పేసా కమిటీలు కలసికట్టుగా పనిచేసి గిరిజన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దాలని భీమ్ రావు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఓ ఎఫ్ ఆర్. డీటీ వెంకన్న, పెసా కమిటీ ములుగు జిల్లా అధ్యక్షులు డబ్బుల ముత్యాల రావు, కార్యదర్శి వజ్జ రాజు, జిల్లా కమిటీ సభ్యులు, మండలభాద్యులు ఇర్ప రాజు, ఇండ్ల సమ్మయ్య, జోగ నరేంద్ర, పాయం రాకేష్,ఆలం రవి, ఆలెమ్ నవీన్, రంజిత్ కుమార్,112 గ్రామ పంచాయతీల మొబిలైజర్లు పాల్గొన్నారు.

# 1,454 మందికి.. అభయ హస్తం బాండ్ల అందజేత



**షాద్ నగర్/కొత్తూరు, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** పేదల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం ఓ గొప్ప అభయహస్తమని, ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండలం కొత్తూర్ పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ ద్వారా రూ.500 లకు వంట గ్యాస్ పథకానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను లబ్దిదారులకు స్వయంగా అందజేశారు. అదేవిధంగా 1454 మందికి అభయ హస్తం బాండ్లను అందించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ప్రతి సంక్షేమ పథకాన్ని అమలుచేస్తామని తెలిపారు. ప్రతి పక్షాలు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా ఆరు గ్యారెంటీలు అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రంలో గొప్ప విప్లవత్మకమైన మార్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తుందని అన్నారు. సంక్షేమం నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. కొత్తూరు మున్సిపాలిటీలో 1,454 మందికి అభయ హస్తం బాండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, సీనియర్ నేత హరినాథ్ రెడ్డి, జగన్, అపారెడ్డి గూడ మల్లేశ్ ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ కురుమ సంఘం నూతన కార్యవర్గం

**బోడుప్పల్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈస్ట్ బోడుప్పల్ కురుమ సంఘం కార్యాలయంలో కురుమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక కోసం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కురుమ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా కేమిడీ శ్రీశైలం కురుమ, ప్రధాన కార్యదర్శి తెలంగాణ సిద్దు కురుమ, కోశాధికారి సంకరి విఠల్ కురుమ, గౌరవ అధ్యక్షులు చిన్నం బీరప్ప కురుమ, ఉపాధ్యక్షులు బండ లక్ష్మయ్య కురుమ, మైల శ్రీనివాస్ కురుమ, కార్యదర్శులు భూమండ్ల నరసింహులు కురుమ,



చౌదరి పల్లి పాండారి కురుమ, ముఖ్య సలహాదారులుగా ఆసర్ల బీరప్ప కురుమ, గొరిగె నరసింహ కురుమ, మజ్జిగ బలరాం కురుమ, గవ్వల రవి ప్రసాద్ కురుమ, కెమిడి రమేష్ కురుమ, బండ్రు ఆంజనేయులు కురుమ, కార్యవర్గ సభ్యులు నంద చంద్రశేఖర్ కురుమ, మోటే పాండు కురుమ, ఏనుగు మహేందర్ కురుమ, గుంటి సునీల్ కురుమ, భక్కన నాగభూషణం కురుమ, కౌడె మల్లేష్ కురుమ, అల్లి కుమారస్వామి కురుమ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు. కురుమల కోసం ప్రభుత్వం ద్వారా పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని సోమవారం జన్మదినం సందర్భంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తవిడబోయిన గిరిబాబు, మాజీ కార్పొరేటర్ పావని మనిపాల్ రెడ్డిలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ రాఘవరెడ్డి బిక్షపతి చారి బెజ్జం యాదగిరి మేంగ రవి, గరిక సుధాకర్, పి.కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

*-హబ్సిగూడ, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):*

## ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు



**రామంతాపూర్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ రింగ్ రోడ్డు నుండి రామంతాపూర్ ప్రధాన రహదారి టీవీ స్టూడియో వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ ఆక్రమ ణలను మున్సిపల్ అధికారులు సోమవారం తొలగించారు. డిసి అంజనేయులు ఆదేశాల మేరకు టౌన్ప్లానింగ్ అధికారి వెంకటరమణ, టిపిఎస్ సురేష్, ఇతర సిబ్బంది పలు ప్రాంతాల్లో ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలు తొలగించారు. ఈ సందర్భంగా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు మాట్లాడుతూ రోడ్డుపై ఇష్టారాజ్యంగా ఫుట్ పాత్ లను ఆక్రమించి నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణపేటలో ప్రజావాణికి ఫిర్యాదులు



**నారాయణపేట, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** జిల్లాకలెక్టర్ కార్యాలయ ప్రజావాణి మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ట్రైని కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 34 అర్జీలు వచ్చినట్లు కలెక్టరేట్ ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ కృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిఆర్టియు మండల అధ్యక్షులుగా నరసింహారెడ్డి



**తాండూరు, సెప్టెంబర్ 22 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని రాధాకృష్ణ కళ్యాణ మండపంలో బషీరాబాద్ మండల పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికలు నిర్వహించగా అధ్యక్ష ఎన్నికల పోటీకి గతంలో ఉన్న పిఆర్టియు మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు నాగరాజ్ బరిలో ఉండగా, ప్రధాన కార్యదర్శి పదవికి ఉపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు ముస్తఫా బరిలో నిలువగా అధ్యక్షులుగా ఉన్న నరసింహారెడ్డికే ఉపాధ్యాయులు అధిక ఓట్లు వేయడంతో పిఆర్టియు మండల అధ్యక్షులుగా నరసింహారెడ్డి గెలుపొందారు. అదేవిధంగా ఉపాధ్యాయులు రవీందర్ ను ఉపాధ్యాయులు అధిక ఓట్లు వేయడంతో ప్రధాన కార్యదర్శిగా రవీందర్ గెలుపొందారు. ఇరువురికి బషీరాబాద్ మండల ఉపాధ్యాయులందరూ పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్టియు మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ బషీరాబాద్ మండల పి ఆర్ టి యు ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జైస్వాల్ గార్డెన్ లో స్వచ్ఛతాహీ సేవ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న మెడికల్ ఆఫీసర్ హేమలత



**గోల్నాక, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** గోల్నాక జైస్వాల్ గార్డెన్ లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో సోమవారం స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమానికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత, జైస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, విద్యార్థులు, పారిశుద్ధ్య కార్మికులు కాలనీలో స్వచ్ఛత ర్యాలీని నిర్వహించారు. అనంతరం డాక్టర్ హేమలత మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పై, ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కాలనీ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ స్వచ్ఛతాహీ సేవాలో కాలనీవాసులు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉపేందర్, కాలనీ పెద్దలు ఏ.రామాగౌడ్, రమేష్ గౌడ్,ప్రసన్నాంజనేయులు, యాదవ్ రెడ్డి, వల్లభ,కదారి గోపాల్, దిలీప్ గౌడ్, ప్రవీణ్ కుమార్, రాజ్ కుమార్, మోహన్ రావు, సానిటరీ సూపర్వైజర్ తిరుపతి నాయక్,ఎస్ఎఫ్ఏ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణికి 120 ఫిర్యాదులు



**మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 23,(నిఘా న్యూస్):** జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ప్రజావాణికి జిల్లా వ్యాపితంగా వచ్చిన ప్రజలు వివిధ విభాగాలకు సంబంధించి 120 ఫిర్యాదులు ఇచ్చారు. డిప్యూటి కలెక్టర్ సైదులు, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డిలు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు, ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు ప్రజల అర్జీలపై వెంటనే చర్యలు చేపట్టాలని డిప్యూటీ కలెక్టర్ ఆదేశాలు చేశారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వృద్ధురాలు



**తూప్రాన్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలంలోని ఘనపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 792లో తను కొన్ని సంవత్సరాల నుండి కాస్తూ కబ్జాలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటు న్నానని కబ్జాలో ఉన్న నాభూమి రికార్డు ప్రకారం తక్కువగా ఉండడంతో ప్రజావాణిలో తూప్రాన్ ఎమ్మార్వో విజయలక్ష్మి డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్ లకు ఫిర్యాదు చేసింది. నా భూమిని పరిశీలన చేసి నాకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులతో వృద్ధురాలు కోరింది.

## అంగన్వాడీ కేంద్రంలో సీమంతం

### పోషక ఆహారంపై అవగాహన సదస్సు



**డోర్నకల్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** పోషక ఆహారం తల్లి పిల్లలకు చాలా మంచి ఆహారమని అంగన్వాడి సెంటర్ కు మూడు సంవత్సరాల వరకు పిల్లలను పంపించాలని డోర్నకల్ సిడిపిఓ లక్ష్మి అన్నారు. సోమవారం మండలంలోని వెన్నారం గ్రామ అంగన్వాడి సెంటర్లో క్లస్టర్ పరిధిలోని ఉయ్యాలవాడ బూర్గుపాడు, వెన్నారం, రాము తండాలో పోషక ఆహార వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతలు చిన్నపిల్లలకు అక్షర అభ్యాసం చేశారు. చిన్నారులు చిన్నతనంలో తీసుకోవాల్సిన ఆహార పదార్థాలను పటం వేసి చూపించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ లక్ష్మి,గ్రామాలకు సంబంధించిన అంగన్వాడి కార్యకర్తలు పౌష్టికాహారం జిల్లాల ఎదుగుదల గురించి స్టాల్ ఏర్పాటు చేసి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి ఓ లక్ష్మీ మాట్లాడుతూ చిన్న పిల్లలు భవిష్యత్తులో బలంగా ఉండాలంటే చిన్ననాటి నుండి ఐదు సంవత్సరాల వరకు అంగన్వాడి కేంద్రంలో పిల్లలను పంపించాలని అన్నారు ఆరుగురు విద్యార్థులచే అక్షరాభ్యాసం నిర్వహించి గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు అంగన్వాడి సెంటర్లకు పిల్లలను పంపిస్తే బరువు కొలతలు చూస్తూ పిల్లల ఎదుగుదల ప్రతిరోజు చూస్తూ పౌష్టిక ఆహారం పెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ఆశ వర్కర్లు గర్భిణీ స్త్రీలు పిల్లలు మహిళలు పాల్గొన్నారు.

# ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

### హాజరైన చిత్తూరు ఎంపీ ప్రసాదరావు

**చంద్రగిరి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** పాకాల మండలం రమణయ్యగారిపల్లిలో ఇది మంచి ప్రభుత్వం ప్రజావేదికను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సమావేశంలో పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి పాల్గొని వందరోజుల పాలన గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావులు మాట్లాడుతూ రమణయ్యగారిపల్లిలో ఆర్.ఓ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగిందని, అలాగే ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ఇవ్వడం, స్టిక్కర్లు అంటించడం జరిగిందని పేర్కొన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన ప్రారంభించి,ఎన్నో కష్టాలను అధిగమించి 100 రోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం రమణయ్యగారిపల్లి పంచాయతీలో అధికారులు,మండల కూటమి పార్టీల నాయకులతో కలిసి"ఇది మంచి ప్రభుత్వం"ప్రజావేదికను నిర్వహించారు. మా పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప



ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువ నాయకుడు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడానికి తాను కంకణ బద్ధుడై పని చేస్తానని చెప్పారు.రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపైనే దృష్టి సారిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అండదండలతో తనదైన శైలిలో పాలన ప్రారంభించారని చెప్పారు.గత ప్రభుత్వ పాలనలో అన్ని రంగాలు నిర్వీర్యమైపోయాయని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి



అతలాకుతలంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నాగరాజు నాయుడు, మాజీ జెడ్పిటిసి సురేష్ చౌదరి, ఎంపీటీసీ విజయసింహ రెడ్డి, షాజహాన్ భాష,జనసేన పార్టీ అధ్యక్షుడు తలారి గురునాథ్,సర్పంచ్ యువరాజు, మధు నాయుడు,ఆనంద చౌదరి, కృష్ణమనేని సావిత్రి, ఎంపీపీ, ఎంపీడీఓ,తాసిల్దార్లు,ఇతర శాఖల అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది,శివారెడ్డి ప్రకాష్, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడల పోటీలు ప్రారంభం

**నరసరావుపేట, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** పల్నాడు జిల్లా నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో యూత్ యాక్టివిటీస్ లో భాగంగా సోమవారం ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజీలో 200 మీటర్స్ పరుగు పందెం బాల, బాలికలకు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట రోటరీ క్లబ్ ఆర్ఎసి.చైర్మన్ రాయల శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ న్యూ జనరేషన్ డైరెక్టర్, ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ షేక్ కరీం మొహిదీన్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. నాగమల్లేశ్వరరావు,రోటరీ క్లబ్ అధ్యక్షులు కపిలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ సాతులూరి శివకుమార్, రోటరీ క్లబ్ పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ ఎస్.కె.జిలానీ మాలిక్,ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, కళాశాల చైర్మన్ ,నరసరావుపేట పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ షేక్ మీరవలి, పిఇటీలు హెచ్ గంగాధర్, సన్నీ, అథ్లెటిక్స్ కోచ్ సైదా రావు,ఆయా కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23 నుండి ఈ నెల 29 వరకు యూత్ ఆక్టివిటీస్ లో భాగంగా అండర్-15, అండర్-17, అండర్-20, విభాగాలలో పరుగు పందెం నిర్వహించడం జరిగిందని,ఈ పోటీల్లో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు సర్టిఫికెట్, మెమొంటో అందజేయడం జరుగుతుందని, ఈ ఆటల, పోటీలలో నైపుణ్యం కనపర్చిన



విద్యార్థులకు అందజేసే సర్టిఫికెట్లు భవిష్యత్తులో ఉన్నత చదువు, ఉద్యోగ అవకాశాలకు దోహద పడుతుందన్నారు.క్రీడల ద్వారా శారీరక మానసిక ఉల్లాసం పెంపొందించు కోవచ్చనీ, గెలిచినవారు గర్వపడరాదని, ఓడినవారు నిరుత్సాహ పడరాదని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని పేర్కొన్నారు.

నారాయణపేట జిల్లా దామరగిద్ద ఎంపీడీవో కార్యాలయంలో కుక్కల స్వైర విహారంతో ప్రజలు ఆందోళన వ్యక్తి పరిచారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు కుక్కలను చూసి భయపడుతున్నారు.కార్యాలయానికి కుక్కలు రాకుండా చూడాలని, అధికారుల నిర్లక్ష్యం వల్లనే కుక్కలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు.



*-నారాయణపేట, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):*

## దమ్మపేటలో బిజెపి కార్యాలయం ప్రారంభం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్




**దమ్మపేట, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** దమ్మపేట మండల కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా బిజెపి పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ కన్వీనర్ గొట్టిపూళ్ళ దుర్గాశ్రీనివాస్ ఆధ్వర్యంలో దమ్మపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగా కిరణ్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. అలానే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని ఇప్పటినుండే సిద్ధం కావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు చేసుకోవాలని, నాయకులు కష్టపడి సభ్యత్వ నమోదు చేపట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ శ్రీవర్ధన్ రెడ్డి, పోనిశెట్టి వెంకటేశ్వరావు,కొలికపోగు ముసలయ్య, కుంజా ధర్మ, భిక్షపతి, ముసుగు శ్రీనివాస్, లక్కకుల ప్రశాంత్, రాజేష్, రూపా నాగరాజు, పసుమర్తి పుల్లారావు,కల్పన, కృష్ణవేణి, బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



**నారాయణపేట, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (స్వచ్ఛతా హి సేవా 2024,) కార్యక్రమం లో భాగంగా డాక్టర్ కీర్తి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కానుకుర్తీ పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేయడం జరిగింది. అపరిశుభ్రతతో అనారోగ్యానికి గురి కాకుండా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ కీర్తి పరీక్షలు నిర్వహించడం జరిగింది రక్త పోటు, మధు మేహం, రక్త హీనత, మొదలైన వైద్య పరీక్షలు చేయడం జరిగింది. అలాగే వక్తిగత శుభ్రత గురించి అవగాహనా కల్పించి, మందుల ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనుకుర్తి ఎం ఎల్ హెచ్ పి డా.హరిచందన పాల్గొన్నారు.

## కాచిగూడ ఎక్సైజ్ పరిధిలో.. గల్లీ గల్లీకి బెల్ట్ షాపులు



**అంబర్ పేట్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** కాచిగూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల్లీగల్లీలో కొనసాగుతున్న బెల్ట్ షాపుల్లో అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్న సంబంధిత శాఖల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఆదేశానుసారం వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లలో మద్యం అమ్మకాలు జరపాల్సి ఉంది. అయితే ఈ ప్రాంతంలోని కొంతమంది వైన్ షాపుల నుంచి హోల్ సెల్ ధరలకు వివిధ బ్రాండ్లకు చెందిన మద్యాన్ని, బీర్లను హోల్ సేల్ ధరలకు కొనుగోలు చేసి హర్రస్పెంట, కాచిగూడ రైల్వే స్టేషన్, వీరన్న గుట్ట, రైల్వే క్వార్టర్స్ తదితర ప్రాంతాల్లోని బెల్ట్ షాపుల్లో అక్రమ మద్యం బీర్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కాచిగూడ ఎక్సైజ్ స్టేషన్, లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ లకు సంబంధించిన పోలీస్ సిబ్బందికి సమాచారం ఉన్న వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మద్యం అమ్మకం దారులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని బెల్ట్ షాపులను మూసి వేయించాలని ప్రజలు కోరారు.

## పేదలకు ఇందిరమ్మ నివాస గృహాలు మంజూరు చేయాలి





### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

**హన్మకొండ, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** హన్మకొండ జిల్లాలోని హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో నివాస స్థలాలు లేని కడు నిరు పేద దళిత కుటుంబాలు గత మూడు సంవత్సరాల నుండి గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 516 లో సూమారుగా 70 కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు.వీరికి రాష్ట్ర ప్రభుత్వం నివాస స్థలాలు ఇప్పించి ఇందిరమ్మ గృహాలు మంజూరి చేయాలని,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టరు ప్రావీణ్య, ఆర్డివోకు దళిత కుటుంబాలతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలకు ప్రభుత్వ, పంచరాయి,ఇనాం అసైన్డ్ తదితర భూములను పంపిణి చేసి ఇందిరమ్మ నివాస గృహాలు మంజూరి చేస్తామని హామీ ఇచ్చిందన్నారు.నిరుపేదలకు మద్దతుగా మాట తప్పకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించి, భూములకు హద్దులు నిర్ణయించాలని, భూ కబ్జాదారులనుండి భూములను కాపాడి భూమి లేని నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సింగారపు రవి ప్రసాద్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావ్,నాయకులు దాసు, రాకేష్,మొగిలి, మధున, జ్యోతి,సంధ్య,లక్ష్మి,మమత, శ్యామల, శిరోమణి, సరోజన,ప్రభ,భారతమ్మ,రాజయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక శ్రీకాకుళం నగరంలో జిల్లా పరిషత్ కార్యాలయం నందు కలెక్టర్ గారితో సామూహిక రాయబారం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి చందు బిహరీష్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం పేరిట విద్యావ్యవస్థను ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిందని అందులో భాగంగానే డిగ్రీ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చేసిందని, ఈ మార్పులు ఏమాత్రం కూడా విద్యావ్యవస్థను మెరుగు పర్చేందుకు ఉపయోగపడవన్నారు. డిగ్రీ విధానంలో మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం పెండింగ్లో ఉంచిన విద్యా దీవన, వసతిదీవన బకాయిలు 3480 కోట్లు తక్షణమే విద్యార్థులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో నిత్యవసర సరుకులు ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను రూ.3000 వరకు పెంచాలని, పెండింగ్లో ఉన్నటువంటి బకాయిలను తక్షణమే హాస్టల్స్ కు విడుదల చేయాలని కోరారు. శ్రీకాకుళం నగరంలో చాలా హాస్టల్లో సొంత బిల్డింగ్ లేక అద్దె భవనాల్లో ఉన్నటువంటి వైఖరిని ప్రభుత్వం విడనాడాలని హాస్టల్స్ కు సొంత బిల్డింగులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్టుగా ఇంటర్మీడియట్




విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయడం ఆపాలని అన్నారు. యూనివర్సిటీలో అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్నటువంటి అధ్యాపక పోస్టులన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పొందూరులో ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం సంతోష్, గర్ల్స్ కన్వీనర్ పవిత్ర, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రాజు ఈ దుర్గాప్రసాద్ నాయకులు కుసుమ దియా తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళా సభ్యులరాలిపై దాడి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు

**తూప్రాన్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** డ్వాక్రా మహిళా గ్రూపు సభ్యురాలని డబ్బులు కట్టలేదని ఇంటిలోకి వెళ్లి దాడి చేసిన సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ మండల పరిధిలోని వట్టురు గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం సాయంత్రం మహిళా గ్రూప్ సిఏగా పనిచేస్తున్న ఉద్యోగిని గ్రూప్ లోని ఒక సభ్యురాలిపై డబ్బులు కట్టలేదని వారి ఇంటికి వెళ్లి ఆమెను విచక్షణా రహితంగా తిట్టుతూ చీపురుతో కొట్టుతూ కాళ్లతో



తంతూ ఆమెపై దాడి చేయడం జరిగింది. బాధితురాలు తక్షణమే తూప్రాన్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ మా కుటుంబ ఆర్థిక పరిస్థితులు అధ్వానంగా ఉండడంతో నా భర్తకు పనిలేనందున నేను గత మూడు నెలలుగా చిట్టి డబ్బులు కట్టలేదు. నేను గ్రూపులోని ఏజెంట్ తో ఈ విషయంపై గతంలో మాట్లాడినాను ఆమె సరేలే తర్వాత మిత్తితో సహా కట్టుమని నాకు హామీ ఇచ్చింది. కానీ గ్రూప్ లో సిఏ గా పని చేస్తున్న ఉద్యోగిని వ్యక్తిగత దుషణతో కల్పించుకొని మాఇంటికి రాత్రి పూట వచ్చి నాపై దాడి చేయడం అమానుషమని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- **జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**
- **శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం, పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు.సోమవారం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో అన్ని విభాగాల వైద్యులు వివిధ వైద్య పరీక్షలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్మికులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అన్ని విభాగాలు సందర్శించారు. కలెక్టర్ దినకర్, శాసనసభ్యులు శంకర్ లు బిపి చెక్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 1 వరకు పక్షం రోజులపాటు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించే పారిశుద్ధ్య కార్మికులు రోగాల బారిన పడే అవకాశం ఉన్న నేపథ్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఇచ్చే సఫాయి సురక్ష కార్యక్రమ మన్నారు. అయిస్మాన్ భారత్ నమోదు చేసి కలెక్టర్ పారిశుద్ధ్య కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆయుస్మాన్ భారత్ హెల్త్ కార్డులు (ఆబా) అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు రుణపడి ఉంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, డిసీహెచ్ డాక్టర్ కళ్యాణ బాబు, జిల్లా వైద్య అధికారి బొడ్డేపల్లి మీనాక్షి, రిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్, కమీషనర్ ప్రసాద్ మున్సిపల్ హెల్త్ అధికారి సుధీర్, సేవా పక్వాడ ఈ కార్యక్రమం జిల్లా ప్రముఖ్ లు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొలివి కరుణాకర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జల రాజు వెంకట్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పేడాడ సూర్యకుమారి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి దుర్గారావు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హి సేవలో కార్పొరేటర్ దొంతిరి



**మేడిపల్లి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ కార్పొరేషనే లక్ష్యంగా స్వచ్ఛత ఈ సేవ 2024 కార్యక్రమాన్ని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వచ్ఛ ప్రతిజ్ఞ, స్వచ్ఛ ర్యాలీ, మానవహారం, ఇంటింటికి స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, అర్పి కవిత, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి ముఖ్యసలహాదారుడు వేంనరేందర్ రెడ్డిని వారి నివాసం లో సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలిపిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి
*-ఉప్పల్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):*

## మృతురాలి కుటుంబానికి ఐదు లక్షల సాయం

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**



**చంద్రగిరి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** పాకాల మండలం కె.వడ్డేపల్లి పంచాయతీ కంబాలమిట్ట గ్రామానికి చెందిన టిడిపి మహిళా కార్యకర్త విజయమ్మ కుటుంబానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఐదు లక్షల రూపాయల చెక్కును సోమవారం స్థానిక నాయకుల సమక్షంలో అందజేశారు.ఇటీవల పలమనేరు మొగిలి ఘాట్ రోడ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఎమ్మెల్యే ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లు అర్పించారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవడంలో భాగంగా ఐదు లక్షల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందించి భరోసా కల్పించారు.విజయమ్మ ఎంతో చురుకుగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనేదని గుర్తు చేసుకున్నారు. మృతురాలి కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి, సర్పంచ్, పాకాల మండల కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవో 25 నిబంధనలను మార్చాలి

**అశాస్త్రీయమైన ప్రక్రియను నిలుపుదల చేయాలి**

**డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సత్తయ్య**



**అడ్డగూడూరు, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్)::** తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి బోధన సరిగా జరిగే విధంగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే,దీనికి విరుద్ధంగా ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి పదిమంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు 11 నుంచి 60 మందికి ఇద్దరు విద్యార్థులు కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమై విషయం అని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మైలారం సత్తయ్య అన్నారు. అడ్డగూడురు మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయులను సంఘ సభ్యులుగా చేర్పించారు. ఈ కార్యక్రమంలో డిటిఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి.హన్మంతు అడ్డగూడురు మండల బాధ్యులు ఉప్పు నరేందర్ ఎస్.నిరంజన్ నరేష్, షబానా తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు మార్చవద్దు

**పాలకుర్తి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన ఆర్యవైశ్యులు**



**పాలకుర్తి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరులో మార్పు చేస్తూ తీసుకున్న నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిదర జగదీష్ డిమాండ్ చేశారు. దీనిలో భాగంగా సోమవారం పాలకుర్తి తహసిల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మద్రాస్ రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అవమానాలు భరించలేక తెలుగువారి కోసం ఒక రాష్ట్రం కావాలని ఉద్దేశంతో 58 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి అని, స్వాతంత్ర సమరయోధుడు అని, ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఆయన సేవలు గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు నామకరణం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అమరజీవి పేరు మార్చడం సమంజసం కాదనిఆర్యవైశ్యులనుకించపరచడం, అవమానించడమే అన్నారు. క్యాబినెట్ ఆమోదాన్ని ఉపసంహరించుకొని యధావిధిగా పేరును ఉంచాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే





- **భద్రతను నిర్లక్ష్యం చేసిన**

**పోలీసులపై బిజెపికి ఫిర్యాదు చేస్తా: గూడెం**

పటాన్ చెరు, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్): క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు సాధించే అవకాశం ఉందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 68వ స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా స్థాయి క్రీడోత్సవాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని కోరారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో, యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మండల విద్యాధికారి పిపి రాథోడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పోలీసుల నిర్లక్ష్యంపై డీజీపీకి ఫిర్యాదు చేస్తాం పటాన్ చెరు కేంద్రంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాలకు భద్రత కల్పించాలని పోలీసులను కోరితే, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కానిస్టేబుల్ ను సైతం పంపించలేదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక పోలీసులపై ఫైర్ అయ్యారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల క్రితమే సంబంధిత శాఖ అధికారులు భద్రత కల్పించాలని పోలీసులకు రాతపూర్వకంగా దరఖాస్తు చేసుకున్నారని ఈరోజు ఉదయం సైతం భద్రతపై పోలీసులను సంప్రదించినప్పటికిస్పందించక పోవడం వారి నిర్లక్ష్య ధోరణికి పరాకాష్ట అన్నారు. సంగారెడ్డి జిల్లా పరిధిలోని 26 మండలాల నుండి 500 మంది బాలికలు, 500 మంది బాలురు క్రీడోత్సవాలకు హాజరవుతున్న సమయంలో.. ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై లేదా అని ప్రశ్నించారు. వారం రోజుల పాటు జరగనున్న క్రీడోత్సవాల్లో ఎటువంటి సంఘటన జరిగిన స్థానిక డిఎస్పి, సీఐలదే బాధ్యత అన్నారు. ఈ అంశంపై రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని, తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డిని సోమవారం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ లు సిద్దంకి కృష్ణారెడ్డి, వడ్డేపల్లి విద్యావతి విజయేందర్ రెడ్డి, పండుగల జయశ్రీ రాజు, చెవుల హరిశంకర్, తొండపు రోహిని బ్రహ్మానందరెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.
*-అబ్దుల్లాపూర్ మెట్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):*

## అత్యుత్తమ పరిశోధకుడిగా.. గీతం అధ్యాపకుడికి గుర్తింపు



**పటాన్ చెరు, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బప్పాదిత్య ఛటర్జీని ప్రపంచంలోని అత్యుత్తమ పత్రాలను ప్రచురించిన రెండు శాతం పరిశోధకులలో ఒకరిగా స్టాన్ ఫోర్డ్-ఎల్స్ వేర్ (2024) గుర్తించి, దాని రికార్డులలో స్థానం కల్పించింది. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు ఫార్మసీ, ఆరోగ్య పరిరక్షణ రంగంలో డాక్టర్ బప్పాదిత్య చూపిన గణనీయమైన ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి (ఇన్చార్జి వీసీ) ప్రొఫెసర్ వై గౌతమరావు, గీతం-హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, రెసిడెంట్ డైరెక్టర్ డీవీసీఎస్ఆర్ సర్మ తదితరులు డాక్టర్ బప్పాదిత్యను అభినందించినట్టు తెలియజేశారు. తమ తోటి అధ్యాపకులకు స్ఫూర్తినిచ్చేలా సాగిన ఆయన ప్రస్థానం, అంకితభావం, అద్భుత పనితీరును వారు బహుధా ప్రశంసించారన్నారు. ఈ విజయం డాక్టర్ బప్పాదిత్య కెరీర్ లో ఒక మైలురాయిగా మాత్రమే కాకుండా ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడంలో ఆయన పరిశోధన ప్రపంచ ప్రభావాన్ని ప్రతిబింబిస్తోందని డాక్టర్ శివకుమార్ అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు సన్మానం

**నూతన పోతుగల్ ఏఎంసీ పాలకవర్గం**

**హాజరైన పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు**

**ముస్తాబాద్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఆది శ్రీనును సన్మానించారు.చైర్మన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లుగా నూతన కమిటీకి అవకాశం కల్పించినందుకు గాను ప్రభుత్వ విప్ ను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశామని ఈ సందర్భంగా గజ్జల రాజు పేర్కొన్నారు.అనంతరం ఏఎంసి చైర్మన్ రాణి నర్సయ్య మాట్లాడుతూ మాపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిలో నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సహకరించిన కేకే మహేందర్ రెడ్డి కి,మండల పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అందుకు మా వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి,



పట్టణ సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి,మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్,కే కే యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆరుట్ల మహేష్, సీనియర్ నాయకులు అన్నం శ్రీధర్, ముచర్ల శ్రీను,సిరిసిల్ల ఎన్ఎస్ యుఐ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ మీడిదొడ్డి భాను ముత్యాల దేవేందర్, గ్రామ శాఖల అధ్యక్షులు గంత రాజు కోమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ పట్నం జన్మదిన వేడుకలు




**తాండూరు, సెప్టెంబర్ 22 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నగరంలోని ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే యం. నారాయణరావు మహారాజ్, రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు ఎం. రమేష్ మహారాజ్, మాజీ జెడ్పిటిసి ఎం.రాకేష్ మహారాజ్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి నివాసానికి చేరుకుని ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి పూలమాలలతో, శాలువలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జిల్లా పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు జన్మదిన వేడుకలలో అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

# పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకించిన గ్రామస్తులు



**కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** తమ గ్రామాలను కార్పొరేషన్ లో విలీనం చేయొద్దు అంటూ సోమవారం ఆయా గ్రామస్తులు చేసిన రాస్తారోకోతో ప్రధాన రహదారి దద్దరిల్లింది. వివరాల్లోకి వెళితే కరీంనగర్ రూరల్ మండలంలోని పలు గ్రామాలను కరీంనగర్ నగరపాలక సంస్థలో విలీనం చేసే ప్రతిపాదనలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. అయితే ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని కరీంనగర్ రూరల్ మండలం గోపాలపూర్, దుర్షెడ్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలతో పాటు ఆయా గ్రామాల ప్రజలు సోమవారం గోపాలపూర్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలనుంచి ప్లకార్డులను చేతబట్టి గ్రామ పంచాయతీలు ముద్దు కార్పొరేషన్ వద్దు అంటూ భారీ ధర్నా నిర్వహించి నినాదాలు చేశారు. మాకు తగు న్యాయం చేయాలంటూ రోడ్డు పై బైటయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గోపాలపూర్ గ్రామానికి చెందిన రైతు మంద రాజమల్లు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి కరీంనగర్ కార్పొరేషన్ లో చుట్టుపక్క గ్రామాలను విలీనం చేసే ప్రతిపాదనలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, అప్పటి మంత్రి సత్యనారాయణ రావును, గ్రామాలను విలీనం చేయవద్దని విన్నవించుకోగా వారు వెంటనే స్పందించి ఆ ప్రతిపాదనను అప్పుడు విరమించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అయితే ఆ తర్వాత ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా విలీనం ప్రతిపాదనలు వచ్చాయని, అయితే అప్పటి రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ కు వెళ్లి సమస్యను విన్నవించగా వెంటనే ఆయన స్పందించి నగరపాలక సంస్థలో గ్రామాలను విలీనం కాకుండ చూసారని గుర్తు చేసారు. అయితే కేవలం ఇక్కడి ప్రజలు తనని ఓడగట్టారనే కక్షతోనే మళ్ళీ విలీన ప్రతిపదానలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెరమీదికి తీసుకోచ్చారని ఇలాంటి కక్ష మా ప్రజలపై చూపించకుండా ప్రజలకు మంచి చేసి ఎన్నికల్లోకి రావాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కూడ చొరవ తీసుకొని గ్రామాలలో ఎంత మంది వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారో, ఎంత మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారో తగు విచారణ చేపట్టి విలీన ప్రక్రియను రద్దు చేసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ లు పెండ్యాల శ్యామసుందర్ రెడ్డి, తోట తిరుపతి, గోపాల్పూర్ మాజీ సర్పంచ్ ఊరడి మంజుల మల్లారెడ్డి, ఉపసర్పంచ్లు సుంకిశాల సంపత్ రావు, ఆరె శ్రీకాంత్, గొనె నర్సయ్య, మంద రాజమల్లు, ఊరడి శివారెడ్డి, గాజుల అంజయ్య, ముస్కు మల్లారెడ్డి, రెండు గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ లో కొనసాగుతున్న ఆటల పోటీలు



**తాండూరు, సెప్టెంబర్ 22 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నియోజకవర్గస్థాయిలో జోనల్ ఎంపిక నిమిత్తం ఆటల పోటీలు కొనసాగుతున్నాయి. వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో 17 సంవత్సరాల లోపు విద్యార్థులకు వాలీబాల్ ఫైనల్ పోటీలు జరిగాయి. ప్రథమ స్థానంలో యాలాల మండల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థుల జట్టు ఎంపికయింది, ద్వితీయ స్థానంలో తాండూరు మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థుల జట్టు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎండి షరీఫ్, జోనల్ సెక్రెటరీ జె.అంబదాస్, వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. రెండు జట్లకు బహుమతులను ప్రదానం చేసి, వారి ఆట తీరును ప్రశంసించారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- **కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నేతలు**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం కృషి చేయాలి**

**అడ్డగూడూరు, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో 39 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ నేను తుంగతుర్తి ఎమ్మెల్యే అయినప్పటి నుంచి కళ్యాణ లక్ష్మి చెక్కులు ఐదు కోట్ల 23 లక్షల 48 వేల రూపాయల చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 98 లక్షల చెక్కులు పంపిణీ చేశానన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న ఆరు గ్యారెంటీ పథకాల హామీలన్నీ ప్రతి ఒకటి అమలు చేస్తామన్నారు నేను ఎమ్మెల్యేగా గెలవకుంటే బిక్కేరు వాగులో దోసెడు ఇసుక ఉండకుండా చేసేవారన్నారు. నేను స్వయాన రైతును కాబట్టి రైతుల బాధ నాకు తెలుసు. ఈ ప్రాంతం నుంచి ఇసుక తరలించకుండా చూసుకునే బాధ్యత నాదన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా అదేవిధంగా అడ్డగూడూరు మండలానికి ఐటిఐ కాలేజీ, రైతులు చాలా కాలం నుంచి ఎదురు చూస్తున్న బునాదిగాని కాలువను త్వరలో తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానన్నారు. రైతులు ఎవరు కూడా తొందరపడి ప్రవేట్ వ్యక్తులకు వరి ధాన్యాన్ని అమ్ముకోకుండా ఐకెపి సెంటర్లో అమ్ముకొని సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం ఇస్తుంది కాబట్టి ఐకెపి సెంటర్ లోనే వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని రైతులకు సూచించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పలువురు నాయకులు ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో సాదరంగా




ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారు. స్థానిక సంస్థ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, వ్యవసాయ అధికారి మధుసూదన చారి, ఎం పి ఓ ప్రేమలత, ఆర్ఐ ఉపేందర్ ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ మండల



పార్టీ అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య యాదవ్, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, ఇటికాల చిరంజీవి, వల్లంబట్ల రవీందర్, లక్ష్మయ్య,బాలెంల విద్యాసాగర్,బాలెంల సురేష్, సింహాద్రి,మహిళా సంఘం అధ్యక్షురాలు వీరలక్ష్మి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




తూప్రాన్ పట్టణంలోని చేగుంట మండలం చందాయ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2005- 2006 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం తూప్రాన్ మండలం నర్సాపూర్ రోడ్‌లో నీ మినీ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించారు. సుమారు ఈ ఆత్మీయ సమ్మేళనానికి 50 మంది పూర్వ విద్యార్థులు హాజరై చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అను భూతి పొందారు.

*-తూప్రాన్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):*

## వలిగొండలో స్వచ్ఛతాహి సేవ ప్రారంభం



**వలిగొండ, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షంలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ పాల్గొన్నారు. భారతీయ జనతా యువ మోర్చా మండల అధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి, మండల కార్యదర్శి మందుల నాగరాజు ఎదురుగట్ల వెంకటేశం, యువమోర్చ ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శివ, పాటి వెంకటరెడ్డి, రేగు శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ధ్వంసం పిరికిపందల చర్య

### మాల మహానాడు మండల అధ్యక్షులు నాగేష్



**వలిగొండ, సెప్టెంబరు 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం బీమనపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని వలిగొండ మండల మాల మహానాడు అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ సోమవారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఎన్నో ఒడిదొడుకులకు ఓర్చి భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి, కుల మతాలకు అతీతంగా సర్వ హక్కులు కల్పించిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం పిరికిపందల చర్య అని అలాంటి దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## స్వంత నిధులతో రోడ్డు నిర్మాణం

### డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి




**వలిగొండ, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గుర్నాథ్ పెల్లి గ్రామానికి వెళ్లే ఓటాగు దగ్గర రోడ్డు డ్యామేజీ కావడం వలన అక్కడి గ్రామంలోని ప్రజలు రావడం పోవడం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఆ విషయం తెలుసుకున్న డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సొంత నిధులతో జెసిబి ఏర్పాటు చేసి ట్రాక్టర్లతో మొరం పోయించి సదును చేయించినారు. గ్రామ ప్రజలు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తోట భాస్కర్, తోట రమేష్, నరాముల కొమురయ్య, నరాముల మల్లయ్య, తోట రామసోకము, తోట రఘుపతి, తోట నవీన్, రఘు గురునాథ్ పెల్లి గ్రామ యువకులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు విద్యార్థుల విరాళం

**గన్నవరం, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** బాపులపాడు మండలం, రేమల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు వరద బాధితులకు ఆర్థిక విరాళాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధికి అందించడం జరిగింది. ఇటీవల వరద ప్రభావిత ప్రాంతాలకు సహాయం చేస్తే బాగుంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ లోధర్ పాల్ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు, గ్రామస్తులు, అందరూ స్పందించి విద్యార్థినీ విద్యార్థులకు రూ.25,205ల విరాళాలు సేకరించారు. ఈ మొత్తాన్ని "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి" పేరిట తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ను సోమవారం గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకి ప్రధానోపాధ్యాయులు నన్నెపాముల లూథర్ పాల్, సీనియర్ ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కరరావు పాఠశాల స్టాఫ్ సెక్రటరీ వెలమర్తి రవిబాబు సీనియర్ ఉపాధ్యాయులు పరస రాజేష్, విద్యార్థిని విద్యార్థులు కలిసి డిడి ని అందించారు. ఇంత భారీ విరాళం సేకరించిన విద్యార్థిని విద్యార్థులను శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ప్రశంసించారు. ఈ సందర్భంగా



రేమల్లి గ్రామ ప్రముఖులు కలపాల రాధాకృష్ణ, యనమదల శ్రీనివాసరావు, యనమదల సుధాకర్ విరాళాలు సేకరించిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని ఎస్ఎంసి చైర్మన్ సోదిమెల్ల శ్యామ్ ను అభినందించారు.

# గుమ్మల్లదొడ్డిలో ఇథనాల్ పరిశ్రమ దుర్వాసనను అరికట్టాలి

**గోకవరం, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** సముద్రతీర ప్రాంతంలో నిర్మించాల్సిన ఇథనాల్ పరిశ్రమను గ్రామసభలు నిర్వహించకుండా, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ప్రజలు వ్యతిరేకిస్తున్నాసరే రెండు సంవత్సరాల క్రితం ఇథనాల్ పరిశ్రమ వల్ల ఏరకమైన అనారోగ్యాలు, దుర్వాసన, శబ్దాలు రావని, స్థానిక చదువుకున్న యువత అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రజలను నమ్మించి, పరిశ్రమను నిర్మించారు. పరిశ్రమ ప్రారంభించి రెండు నెలలు కాకుండానే తీవ్రమైన దుర్వాసన రావడం వలన ప్రజలు అనారోగ్యాలతో ఆందోళన చెందుతున్నారు. పరిసర గ్రామప్రజలు దుర్వాసన భరించలేకున్నామని పరిశ్రమ వద్ద నిరసన తెలియజేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా సమస్యను తక్షణమే పరిష్కరించవల సిందిగా సంబంధిత అధికారులను పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేసిన యెడల బాధిత ప్రజలతో కలిసి ప్రజా



ఉద్యమం చేపట్టవలసి వస్తుందని సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు.

# నేటి నుంచి.. కనకదుర్గమ్మ స్వర్ణ కిరీట గ్రామోత్సవాలు

**గోకవరం, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** స్థానిక దేవిచౌక్ శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారికి భక్తులు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సంకల్పించిన నవరత్న స్వర్ణ కిరీటం గ్రామోత్సవాలు మంగళవారం నుంచి మూడు రోజులు పాటు మండలంలోని పలు గ్రామాలలో నిర్వహిస్తునట్లు, రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి స్వర్ణ ఖచిత కిరీటం, అమ్మవారి తాడు మంగళసూత్రం, నెత్తి మీద పెట్టుకొని గ్రామంలోని ప్రతి వీధిలో ప్రజలందరికీ దర్శనం కలిగించడానికి గ్రామోత్సవం చేపట్టామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వర్ణకిరీటాన్ని తీసుకొచ్చి ప్రజలకు దర్శనం కల్పిస్తామని అన్నారు. ఈనెల 24 తేదీన మంగళవారం నుంచి దేవి చౌక్ శ్రీ కనకదుర్గ ఆలయ సన్నిధి నుంచి గ్రామోత్సవం ప్రారంభమవుతుందని, కావున భక్తులు, మహిళా మూర్తులు, గ్రామస్తులు, అమ్మ వారి సేవకులు, ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. గ్రామోత్సవాలు సందర్భంగా అమ్మవారి స్వర్ణ ఖచిత కిరీటం మీ ఇంటి ముందుకు వచ్చినపుడు మహిళలు హారతులతో స్వాగతం



పలకాలని కోరారు. గ్రామోత్సవాలు అనంతరం వచ్చేనెల నాలుగో తేదీన వైభవంగా దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం అలంకరించడం జరుగుతుందని తెలిపారు. గత ఏడాది కనకదుర్గమ్మ అమ్మవారికి స్వర్ణ ఖచిత కిరీటం చేయించాలని, సంకల్పించామని, ఈ ఏడాది దసరా ఉత్సవాలకు నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం అమ్మవారికి అలంకరించాలని అనుకున్నామని, అనుకున్నట్లే స్వర్ణ కిరీటం ఎంతో శోభాయానంగా తయారైందన్నారు. ఈ నవరత ఖచిత స్వర్ణ కిరీటానికి 21 లక్షల రూపాయలు ఖర్చయిందని, భక్తులు 7 లక్షల రూపాయలు విరాళాలు ఇవ్వగా, తాను 14 లక్షల రూపాయలు విరాళం ఇచ్చి, అత్యంత వైభవంగా తయారు చేయించడం జరిగిందన్నారు. ఇంకా బంగారం మిగితే పదికాసులు బంగారంతో అమ్మవారికి తాడు, మంగళసూత్రం చేయించడం జరుగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపేటలో రోడ్డు ఆక్రమణలను తొలగించాలి

### 100 ఫీట్ల రోడ్డును వెంటనే ఏర్పాటు చేయాలి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** దుండిగల్ మండలం మల్లంపేట్ నుంచి రెడ్డీస్ ల్యాబ్ ,ప్రణీత్ అంటీల బాచుపల్లి వరకు మాస్టర్ ప్లాన్ రోడ్డు, ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు విపరీతమైన ట్రాఫిక్ రద్దీ నెలకొందని, రోడ్డు స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని 100 ఫీట్ల రోడ్డుని వెంటనే ఏర్పాటు చేయాలని మల్లంపేట నివాసి ఆంజనేయులు కోరారు . సోమవారం ఎన్ఎంసి కమిషనర్ సౌజన్య, హెచ్ఎండిఎ చీఫ్ ఇంజనీర్ పరం జ్యోతి, సీనియర్ ఇంజనీర్ యూసుఫ్ హుస్సేన్ లను కలిసిన ఆయన ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా శంభిపూర్ నుంచి మల్లంపేట బాచుపల్లి సర్కిల్ వరకు వచ్చే రోడ్డు చిన్నది కావడం వల్ల విపరీతమైన ట్రాఫిక్ రద్దీ పెరిగి గంటల కొద్ది ట్రాఫిక్ జామ్ అవుతున్నదన్నారు. హెచ్ఎండిఎ మాస్టర్ ప్లాన్ లో చూపించిన విధంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ బాచుపల్లి ప్రణీత్ అంటీల మీదుగా కత్వచెరువు ఔటర్ రింగ్ రోడ్డు వరకు 100 ఫీట్ల రోడ్డు మాస్టర్ ప్లాన్ లో ఉందన్నారు. అదేవిధంగా మల్లంపేట, బాచుపల్లి విలేజ్ రెవెన్యూ ప్రకారం ఓల్డ్ హైదరాబాద్ బాట రోడ్డు కలదన్నారు. కానీ ప్రస్తుతం బాచుపల్లి రెడ్డి ల్యాబ్స్ నుంచి మల్లంపేట ఔటర్ రింగ్ రోడ్డు వరకు రోడ్డు ఏర్పాటు చేయడానికి ముఖ్యంగా ప్రణీత అంటీల వారు గోడ నిర్మించడంతో రోడ్డు ఏర్పాటుకు ఇబ్బందిగా ఉందన్నారు. మల్లంపేట వైపు కూడా కొంత నిర్మాణాలు, ప్లాట్లు వెంచర్లుగా వేశారని తెలిపారు. ప్రస్తుతం దుండిగల్ మండలం ఎక్కువ మొత్తంలో నిర్మాణాలు జరగడం వల్ల ఉద్యోగులంతా వ్యాపారస్తులు మాదాపూర్, కూకట్ పల్లి నిజాంపేట్ తదితర ప్రాంతాలకు వెళ్లడానికి మల్లంపేట రోడ్డు 40 అడుగుల లోపు కావడం వల్ల రద్దీని తట్టుకోలేకపోతున్నామని అన్నారు. కావున హెచ్ఎండిఎ మాస్టర్ ప్లాన్ ప్రకారం బాచుపల్లి రెడ్డీస్ ల్యాబ్ స్టేట్ హైవే రోడ్ నుంచి మల్లంపేట కత్వ చెరువు మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు 100 రోడ్డు మద్యలో వచ్చిన నిర్మాణాలను తక్షణమే తొలగించి రోడ్డు ఏర్పాటు చేయవలిసిందిగా కోరారు. మల్లంపేట బాచుపల్లి విలేజ్ రెవెన్యూ ప్రకారం ఓల్డ్ హైదరాబాద్ రోడ్డును పునరిద్దరించాని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# స్వచ్ఛతకు కట్టుబడి ఉంటాం

### మండల కార్యాలయంలో ఉద్యోగుల ప్రతిజ్ఞ

**బాలాపూర్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని బాలాపూర్ మండల కార్యాలయంలో ఉద్యోగులు ప్రతిజ్ఞ చేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈ నెల 17నుండి అక్టోబర్ 2వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో




భాగంగా మండల కార్యాలయంలో అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ హరిసింగ్, బాలాపూర్ ఎమ్మార్వో ఇంద్రా దేవి, సరూర్ నగర్ ఎమ్మార్వో వేణుగోపాల్, మహేశ్వరం ఎమ్మార్వో సైదులు, డిటీ మణిపాల్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వి యాదగిరి, బడంగ్ పేట్, మీర్పేట్, జల్పల్లి మున్సిపల్ కమిషనర్లు రఘు, చంద్రశేఖర్ గుప్తా, వాణీ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**కాప్రా, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని సోమ వారం కాప్రా డివిజన్ పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డివిజన్ పరిధి జనప్రీయా ఆరెంజ్ ప్రతిష్ఠ వద్ద స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజ్ తో కలిసి 72 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ డీజీఎం సతీష్, ఏఈ రోహిత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరి నవీన్ గౌడ్, ఇంద్రయ్యా, శ్రీకాంత్, బదుద్దిన్, కొండల్ గౌడ్, కాలనీ వాసులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం



**వలిగొండ సెప్టెంబర్ 23(నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో 68 వ ఎస్జిఎఫ్ మండల స్థాయి 17 సంవత్సరాల, 14 సంవత్సరాల బాలబాలికల గవర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు ఎస్ భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు ప్రధానం చేశారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడాకారులు నిరంతరం ప్రాక్టీస్ చేసి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో రాణించాలని మంచి క్రమశిక్షణతో ఉండి చదువులో కూడా ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జి.స్వామిరాజు, జి.చండి దాస్, ఏ.మల్లేశం. బి.మహేష్, సంధ్యారాణి జి.రాంప్రసాద్,జయరానీ,ఐలయ్య,ఉపాధ్యాయులు యం.డి.జిలాని, మల్లేష్, లింగయ్య. తదితరులు పాల్గొనడం జరిగింది.

## టార్గెట్ బాల్ పోటీల్లో వనపర్తి జట్టు ప్రతిభ




**పెబ్బేరు, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ లో పల్లవి మోడల్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించిన సిక్స్త్ జూనియర్ ఇంటర్ డిస్టిక్ టోర్నమెంట్లో వనపర్తి జిల్లాకు బాలికల విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకున్నారు. పెబ్బేరు మండలానికి చెందిన క్రీడాకారులు సింధు,పూజ,లక్ష్మి నందిని పాల్గొన్నారు. పెబ్బేరు మండలానికి చెందిన క్రీడాకారులు లోకేష్ అరవింద్ పారద సారథి అభిలాష్ జస్వంత్ పాల్గొన్నారని,ఈ విషయాన్ని వనపర్తి టార్గెట్ బాల్ జిల్లా అధ్యక్షులు ఉమా శంకర్, వంశీ తెలిపారు.



సోమవారం సాయంత్రం నుంచి దంచి కొడుతున్న వర్షాల మూలంగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్ సోమవారం సాయంత్రం ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఆకస్మికంగా పర్యటించారు . ఉప్పల్ సర్కిల్ పరిధిలో నీరు నిలిచి ఉన్న ప్రాంతాల్ని పరిశీలించారు. ఉప్పల్ మెట్రో స్టేషన్ స్టేడియం తదితరు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ తనిఖీలలో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి తో పాటు జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

*-ఉప్పల్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):*



బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీనాయకులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కి పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

*-తాండూరు, సెప్టెంబర్ 22 (నిఘా న్యూస్):*

# గొడవలు వద్దు... రాజీమార్గం ఎంచుకోండి

### మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య



**డోర్నకల్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** చిన్నచిన్న గొడవలతో జీవితాలు ఆగం చేసుకోకుండా రాజీగా జీవించండి తల్లిదండ్రులను కూతుర్లు కొడుకులు మంచిగా చూసుకోవాలని అడిషనల్ ఎస్పీ చెన్నయ్య కోరారు. మున్సిపల్ కేంద్రం లోని పోలీస్ స్టేషన్ సోమవారం సందర్శించి తోడేళ్ళ గూడెం గ్రామస్తులకు ఆస్తులు సంబంధించి ఇంట్లో పెద్దవాళ్లను కొడుకులు కూతుర్లు ఇబ్బంది పెట్టవద్దని తల్లిదండ్రులను మంచిగా చూసుకోవలసిన బాధ్యత కొడుకులు కూతుర్లకు ఉందని వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈనెల 28వ తారీఖున లోక్ అదాలత్ ఉంది కాబట్టి కక్షిదారులు చిన్న చిన్న కేసులుఉన్నవారుమాట్లాడుకుని రాజీ చేసుకోవాల్సిందిగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య కోరారు. పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ భూక్య రాజేష్ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనాధలకు రక్షణ కల్పించడంలో.. శిశు సంక్షేమ శాఖ విఫలం

### అనాధల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటయ్య




**నార్సింగి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** అనాధలకు రక్షణ కల్పించడంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పూర్తిగా విఫలం అయ్యిందని అంజలీ తెలంగాణ అనాధల హక్కుల పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు, అనాధ హక్కుల పోరాట వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క వెంకటయ్య మండి పడ్డారు. ఇందుకు బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ లో గల బాలికల అనాధ ఆశ్రమంలో కొత్తగా వచ్చిన కేర్ టేకర్ బాలికలను చిత్రహింసలు పెడుతూ తాను చెప్పిన మాట వినకపోతే దుస్తులు విప్పించి అందులో పనిచేసే ఇద్దరు పురుషుల ఎదుట నిలబెట్టిన సంఘటన నిదర్శనం అన్నారు. ఈ మేరకు సోమవారం సంస్థ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఘటనపై బాలిక చదువుకుంటున్న స్కూల్ ప్రిన్సిపాల్ చొరవతో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ధరఖాస్తులో జరిగిన సంఘటన 100 శాతం ఉంటే 10 శాతం శాతం మాత్రమే కంప్లైంట్ లో రాసారని, అనాధలకు చిన్న పిల్లలకు అన్యాయం చేస్తూ ఎన్.జీ.వో వాళ్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. జేడీ అడ్మిన్ అన్నీ జిల్లాల డీడబ్ల్యూఓలతో మీటింగ్ పెట్టి స్పెషల్ రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఎన్నో ప్రాణాలు పోయినా ఇంకా స్పందించడం లేదన్నారు. శిశు సంక్షేమ శాఖ మంత్రి, సెక్రటరీ, కమీషనర్, జిల్లలో వున్న డీడబ్ల్యూఓలు, డీసీపీఓలు, సీడబ్ల్యూసీ కమిటీస్ ఎంచేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం మాటలు చెప్పడం తప్ప న్యాయం చేయడం ఏమాత్రం లేదన్నారు. సంక్షేమ రాజ్యంలో సన్నాసులుగా వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల మహబూబ్ నగర్ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ హోంలో ఒక అమ్మాయిని కాళ్ళు చేతులు కట్టేసి దారుణంగా మానభంగం చేస్తే స్కూల్ టీచర్స్ గుర్తు పట్టి కంప్లేట్ చేశారన్నారు. అదే మహబూబ్ నగర్ హోంలో ఒక అమ్మాయిని కొట్టి చంపేసారని, ఈ మధ్యలో ఒక అమ్మయిని గొంతు కోశారన్నారు. త్వరలో రాష్ట్రంలో మొత్తం అన్నీ సంఘాలతో మాట్లాడి ఉద్యమం మొదలు పెడుతామని హెచ్చరించారు. అధికారులను ఎంత వేడుకొన్న న్యాయం చేయడంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పితృపక్షం అన్నదానం

### హాజరైన తిరుపతి ఎంపీ గురుమూర్తి



**తిరుపతి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** తిరుచానూరు యోగిమల్లవరంలోని శ్రీ సాలగ్రామ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన పితృపక్ష అన్నదానం ఏడవ రోజు కార్యక్రమంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు 16 రోజుల పాటు నారద పీఠం ఆధ్వర్యంలో పితృపక్షం అన్నదానం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్నదానంలో పాల్గొన్న తిరుపతి ఎంపీ గురుమూర్తి ఆలయంలోని ఛాయా ధ్వజ స్థంభం కు మొక్కులు తీర్చుకున్నారు. నైవేద్య సమర్పణ చేశారు. శివుడు విష్ణువు అమ్మవారు మూడు రూపాలు కలిసి ఉన్న గర్భాలయంలోనీ మూలమూర్తికి పూజలు చేశారు. సాలగ్రామ అభిషేకం స్వయంగా నిర్వహించారు. స్వయంగా ఎంపీ పలువురికి అన్నం వడ్డించారు. ఆయన స్వీకరించారు. అంత క్రితం అర్చక స్వాములు వేద ఆశీర్వచనం చేసి, మూలమూర్తి శేషవస్త్రం ఎంపీ కి అందించారు. ఈ కార్యక్రమంలో నారదపీఠం వ్యవస్థాపకులు దినేష్ స్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వ విద్యాలయానికి.. పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలి

### సిఎం,మంత్రివర్గ నిర్ణయాన్ని పున: సమీక్షించాలి

### సోమనాథ కళా పీఠం విజ్ఞప్తి



**పాలకుర్తి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** తెలుగు విశ్వ విద్యాలయానికి తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలని సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక, ప్రజావాణి లో పాలకుర్తి తహసీల్దార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం పాలకుర్తి మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. సిఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని పున: సమీక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డా.రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు డా.మార్గం లక్ష్మీ నారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు, సేవ్ పాలకుర్తి ఫోరం ప్రధాన కార్యదర్శి దుంపల సంపత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమా రంగయ్య, ఎడవెల్లి వెంకన్న, బజ్జూరి శ్యామ్ ప్రసాద్, కేర్ల కరుణాకర్, భూక్యా వెంకన్న తదితరులు విజ్ఞాపన అందించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు అంశాన్ని ముందుగా శాసనసభలో ప్రస్తావించారు. పలువురితో చర్చించి ఏకాభిప్రాయంతో పేరు ఖరారు చేస్తామన్నారు. కానీ ఏకపక్షంగా సురవరం ప్రతాపరెడ్డి పేరు ను మంత్రివర్గంలో తీర్మానించారు. సోమనాథుని పేరు పెట్టాలని వచ్చిన అనేక విజ్ఞప్తులను మంత్రి వర్గం పట్టించుకున్నట్లు లేదు. తెలంగాణ మలిదశ ఉద్యమం నాటి నుంచీ తెలంగాణ వాదులు ఈ విశ్వ విద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని బలంగా కోరారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చటానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి మంత్రి వర్గ నిర్ణయాన్ని సమీక్షించి సానుకూల నిర్ణయం తీసుకోగలరని పీఠం విశ్వాసం వ్యక్తం చేసింది. సురవరం ప్రతాపరెడ్డి పేరును పాలమూరు విశ్వవిద్యాలయానికి, మీడియా అకాడమీకి పెట్టవచ్చునని సూచించింది. సాహిత్యాభిమానులు, సబ్బండ వర్గాలు, సమస్త రాజకీయ పక్షాలు ప్రభుత్వానికి తెలియ చెప్పి తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టించాలని పీఠం పిలుపు నిచ్చింది.. ఈ విజ్ఞాపన వెంట సిఎం రేవంత్ రెడ్డి కి మంత్రివర్గ సభ్యులకు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి ముఖ్య కార్యదర్శికి, ఆయా శాఖల కార్యదర్శులకు పంపిన విజ్ఞప్తులతో పాటు వివిధ సాహిత్యకారులు, చరిత్రకారులు ప్రముఖులు రాసిన వ్యాసాల ప్రతులు పీఠం హైదరాబాద్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖులు చేసిన తీర్మానాలు వచ్చిన వార్తల క్లిప్పింగులు జత చేశారు. తహసీల్దార్ ని కలిసిన వారిలో సోమనాథ కళా పీఠం గౌరవ సలహాదారు వీరమనేని వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి ఇమ్మడి దామోదర్, సహాయ కార్యదర్శులు జక్కుల రవీందర్, మామిండ్ల రమేశ్ రాజా, కోశాధికారి రాపాక విజయ్, కార్యవర్గ సభ్యులు గుమ్మడిరాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, డాక్టర్ రాపోలు వెంకటేశ్వర్లు, మేరుగు మధుసూదన్ తదితరులు ఉన్నారు.

# రైతులందరికీ రుణాలు ఇవ్వాలి

- పెన్షన్లు దారులను క్రాప్ లోన్ తో ముడి పెట్టకండి
- బ్యాంకర్లతో కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష



**సంగారెడ్డి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠత్మకంగా చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియ సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫీ జరిగిన రైతులందరికీ కొత్త రుణాలు అందజేయాలని, రుణాల మంజూరులో జాప్యం చేయడం సరికాదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రుణమాఫీలో లబ్ధి పొందిన రైతులందరికీ కొత్త రుణాలు వెంటనే మంజూరు జరిగేలా అన్ని రకాల చర్యలు చెపట్టాలని సూచించారు. రుణ మంజూరులో బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంట వెంటనే రైతులకు రుణాల అందజేయాలన్నారు. రుణమాఫీలో లబ్ధి పొందిన రైతులకు ఎటువంటి అభ్యంతరాలు పెట్టకుండా కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. రుణమాఫీకి, పెన్షన్లకు క్రాప్ లోనుకు ముడి పెట్టకుండా కొత్త రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటి వరకు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 98, 245 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, వీరిలో 73, 514 మంది రైతులకు కొత్త రుణాలు ఇవ్వడం జరిగిందని అధికారులు తెలిపారు. రుణమాఫీ పొందిన వారిలో ఇప్పటివరకు 75 శాతం మందికి కొత్త రుణాలు మంజూరు చేసినట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ గోపాల్ రెడ్డి, కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, డి సి ఓ కిరణ్ కుమార్. వివిధ బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# కల్తీ ఘటన బాధ్యులను దేశ బహిష్కరణ చెయాలి

- దేశవ్యాప్తంగా హిందువులు ఏకం కావాలి
- హిందూ ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి
- జంగమ అర్చక సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సంతోష్ డిమాండ్



**సంగారెడ్డి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** హిందువుల మనోభావాలను దెబ్బ తీస్తూ ప్రపంచ దేశాలలో హిందువుల అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే దైవం శ్రీ తిరుమల వేంకటేశ్వర స్వామీ జంగమ అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షుడు సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం పురోహిత అర్చక సంఘం అధ్వర్యంలో సదాశివపేటలో పేట భారీ నిరసన వ్యక్తం చేస్తూ శ్రీ బసవేశ్వర మందిరంలో అపచార ప్రాయశ్చిత హోమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవాస్థానం ప్రపంచ దేశాల హిందువుల పవిత్ర దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానం మని పేర్కొన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బ తేసేందుకు కల్తీ లడ్డూలు తయారు చేశారని పేర్కొన్నారు. గత వై ఎస్ ఆర్ ప్రభుత్వం అనాగరిక చర్యలకు పూనుకోవడం దురదృష్టకరమని తెలిపారు.వెంటనే దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ సీఎం తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ చేసిన వారని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. దోషులను దేశ బహిష్కరణ విధించాలని డిమాండ్ చేశారు. హిందువుల దేవాలయ పవిత్రతను కాపాడుటకు ధర్మ రక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ మడిలయ్య స్వామి, కోశాధికారి శివ ప్రసాద్ స్వామి కార్యవర్గం అయ్యప్ప స్వామి శశిధర్ స్వామి బసవలింగం స్వామి నగేష్ స్వామి శంభు ప్రసాద్ ప్రవీణ్ స్వామి చంద్రశేఖర స్వామి చంద్రశేఖర్ శివకోటి శ్రీకాంత్ విజయ్ రమేష్ మడివాల స్వామి ఎడ్ల బజార్ సమాజం అధ్యక్షులు గందిగేరాజు కోశాధికారి అమ్రధి రాచన్న విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పవన్ గౌడ్ విశ్వనాథ్ అనిల్ విష్ణు పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా వికాస కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

### మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలి



**కోరుకొండ, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** క్రీడల అభివృద్ధి, క్రీడాకారుల్లో సామర్థ్య పెంపు నేపథ్యంలో క్రీడా వికాస కేంద్రాల అవస్యకత గుర్తించి, తక్షణ మరమ్మత్తు పనులను పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. సోమవారం సీతానగరంలోని క్రీడా వికాస కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ వర్షం వల్ల దెబ్బతిన్న క్రీడా వికాస్ కేంద్రంలోని పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ ను పిలిపించి మరమత్తు పనులను ప్రాధాన్యతతో కూడి చేపట్టాల్సి ఉందన్నారు. క్రీడా వికాస కేంద్రం వేదికగా జరుగుతున్న పనుల వివరాలను, మరమ్మత్తు పనుల వివరాలను కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరమ్మత్తు పనుల విషయంలో అంచనాలు సిద్ధం చేసుకుని, వాటిని నిర్థిష్ట సమయంలోగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్ బి వి రెడ్డి, జిల్లా క్రీడా సాధికారికత అధికారి డివివి శేషగిరి ఆర్ అండ్ బి అధికారులు, సీతానగరం తహసిల్దార్ ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఈటల



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవమహాయజ్ఞం కార్యక్రమం నిర్వహిస్తున్నది. అందులో బాగంగా సోమవారం బిజెవైఎం ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ వినాయక్ నగర్ డివిజన్ పరిధి ఎస్ఎస్ గార్డెన్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిధిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి ఆయన శాలువాలు కప్పి సత్కరించి, సర్టిఫికెట్ అందించారు. వినాయకనగర్ డివిజన్ లోని ఎస్-ఎస్ గార్డెన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎం ఎల్ సి ఎన్ రామచంద్ర రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, వినాయక నగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ డిఎన్ వెంకటేష్, నాయకులు సంతోష్ గౌడ్, శ్రుకేష్, దినేష్, పవన్, రుత్విక్, సంతోష్ యాదవ్, సీనియర్ నాయకులు వీకే మహేష్ , వాసంశెట్టి శ్రీనివాస్, మాణిక్ రెడ్డి, ఓం ప్రకాష్, బాల్చందర్ గౌడ్, జ్యోతిర్మయి, జగదీష్ గౌడ్, సాయి సురేష్, గోపాల్, జగదీష్ చారి, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించండి

### ఎమ్మెల్యేకు ఎస్సీ సంఘం నేతల విజ్ఞప్తి



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధిలోని మారుతి నగర్ ఎస్ సి స్మశానవాటిలో ఏర్పడిన సమస్య పై భారతమాత భజన మందిరం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. స్మశాన వాటిక నిర్వహణ లేక భారీగా చెట్లు పెరిగాయని, స్మశానవాటిక లోపలికి వెళ్ళే దారి కూడా మూసుకుపోయిందని ఎమ్మెల్యే కు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి వెంటనే సంబంధిత బల్దియా ఏఈ మధురిమతో మాట్లాడారు. వెంటనే స్మశానవాటికలో అడ్డదిడ్డంగా పెరిగిన మొక్కలను తొలగించి, శుభ్రం చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొఘులయ్య, భిక్షపతి లక్ష్మణ్ తదితరులున్నారు.



**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ వార్డు సాయి నగర్ కాలనీ సర్వే నెంబరు 30 లో ఉన్న పార్కు స్థలం కబ్జాకు గురికాకుండా కాపాడాలని అలాగే డివిజన్లో ఉన్న అన్ని పార్కులకు ఫెన్సింగ్ వేయాలని ప్రజావాణిలో మేయర్ అమర్ సింగ్, మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావుకు పీఎంసి కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఒకటవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎండి.మజార్ వినతి పత్రం అందజేశారు.**

*-మేడిపల్లి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):*

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



**వరంగల్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో సోమవారం క్రిస్టల్ గార్డెన్ నందు వరంగల్ తూర్పు నియోజక వర్గానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి చెక్కులను తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెక్కులను పంపిణీ చేసినారు. 42 డివిజన్ కు చెందిన 17 మంది మహిళలకు కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు అయ్యాయని అందులో ఒకరికి మంత్రి కొండ సురేఖ అందించడం జరిగిందని 42వ డివిజన్ కార్పొరేటర్. గుండు చందన తెలిపారు. అనంతరం మిగతా 16 మంది మహిళలకు కళ్యాణిలక్ష్మి చెక్కులను అందించడం జరిగిందని అన్నారు.

# రంగసాయిపేటలో బొడ్డెమ్మ పండుగ ప్రారంభం



**వరంగల్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42 వ డివిజన్ లో గల రంగసాయిపేటలో సోమవారం బొడ్డెమ్మ పండుగ మొదటిరోజు ప్రారంభం అయినవి రంగసాయిపేట 42వ డివిజన్ కాపు వాడలో సుభాష్ చంద్రబోస్ పరపతి సంఘం ఏర్పాటు చేసిన బొడ్డెమ్మ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. గ్రూప్ సభ్యులు ప్రతిరోజు బొడ్డెమ్మను అలంకరించిన తర్వాత బొడ్డెమ్మ కోలాటం పాటలు పాడుతూ బొడ్డెమ్మ పాటలు పాడుతారు. ఈ బొడ్డెమ్మ తొమ్మిది రోజులపాటు జరుగుతుంది ప్రతిదినం సాయంత్రం ఐదు గంటల నుండి 8 గంటల వరకు బొడ్డెమ్మ ఆటపాటలతో ఆడపడుచులు ఆడుతారు. అనంతరం బొడ్డెమ్మను నిద్రపుచ్చుట నిద్రపో బొడ్డెమ్మ నిద్రపోవమ్మ, నిద్రకు నూరేళ్లు నీకు వేయి ఏండ్లు, పాలిచ్చే తల్లికి బ్రహ్మ వేయి ఏండ్లు, నిన్ను కన్న తల్లికి నిండు నూరేళ్లు, నిద్రపో బడ్డెమ్మ నిద్రపోవమ్మా అంటూ పాట పాడి నిద్రపుచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కార్మికుల ఆందోళన



**విశాఖపట్నం, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** విశాఖ స్టీల్ ప్లాంట్ సెయిల్ లో విలీనం చేయాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ప్లాంట్ అడ్మిన్ కార్యాలయం వద్ద కమిటీ ప్రతినిధులు ధర్నా నిర్వహించారు.ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరారు. కమిటీ ప్రతినిధులు ఆదినారాయణ అయోధ్యరామ్, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.



## ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

**చంద్రక్క వర్ధంతి సభలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు**

**శ్రీకాకుళం,సెప్టెంబర్23 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలలో కదలాలని, ప్రజా పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు అన్నారు. మందస మండలం రట్టి గ్రామంలో శ్రీకాకుళం సాయుధ గిరిజన రైతాంగ పోరాట యోధురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ నాలుగవ వర్ధంతి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అధ్యక్షత వహించారు. ఈ సభలో చిట్టిపాటి మాట్లాడుతూ ఉద్దానం ప్రజలకు ఉద్యమాల కొత్త కావు ఈ ఉద్దానం అంత ఎర్ర పూలవనంగా వికసించి, ఆనాడు ఈ ప్రాంతంలో ప్రజల సమస్యలు అనేకం పరిష్కారమయ్యాయని అన్నారు. నేటికీ తీర ప్రాంతంలో మత్స్యకార సమస్యలు, ఉద్దానంలో రైతాంగం గిట్టుబాటు ధర సమస్యలు అపరిస్కృతంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి పరిష్కారం కావాలంటే మళ్లీ ప్రజలందరూ పోరుబాట పట్టాలని చిట్టిపాటి పిలుపునిచ్చారు. కామ్రేడ్ చంద్రక్క ఆరు దశాబ్దాలు అవిరామంగా ప్రజల కొరకు అవిశ్రాంతంగా పని చేసిందని పేర్కొన్నారు. అయితే చంద్రక్క వంటి అమరులు చూపిన బాటలో వారు చేసిన త్యాగాలు భవిష్యత్ తరానికి ఆదర్శనీయమని, ఆమెను స్మరించుకోవడం అంటే ప్రజా సమస్యలపై పోరాడటమే అని చిట్టిపాటి తెలిపారు. వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా వలసల నివారణకు కాలుష్య రహిత పరిశ్రమలు నెలకొల్పాలని అన్నారు. ఈ సభలో ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారావు కె.సోమేశ్వరరావు పిడిఎస్యు యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వినోద్ కుమార్ రైతు కూలీ సంఘం నాయకులు మామిడి భీమారావు,వంకల పాపయ్య బంగ్లా కుమార్ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## కన్నకొడుకు బువ్వ పెట్టడం లేదు

**పోలీసులకు ఆర్డిఓ కు ఫిర్యాదు చేసిన తండ్రి**



**పెబ్బేరు, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** ఇద్దరు కుమారులకు ఆరుగురు కుమార్తెలకు జన్మనిచ్చి నవమాసాలు మోసి పెద్ద చేసి పెండ్లిలు చేసిన తల్లిదండ్రులు చిన్న కుమారుడు చనిపోగా పెద్ద కుమారుడే మాకు ఆదారం అనుకోగా వృద్ధులు కావడంతో అన్నం పెట్టకుండా ఉండటమే కాక మానసిక వికలాంగురాలైన తన కూతురుకు ఇచ్చిన భూమిని తన పేరు మీద చేయాలని కొడుతున్నారని జిల్లా ఎస్పీకి,ఆర్డీవోకు విన్నవించుకున్నారు. ఈ ఘటన వనపర్తి జిల్లాలో చోటుచేసుకుంది. వృద్ధులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన వృద్ధుడు కదల మషన్న తన కొడుకు రాములు, కోడలు అన్నం పెట్టడం లేదని కొడుతున్నారని పొలాన్ని రిజిస్ట్రేషన్ చేయాలని ఇబ్బందులు పెడుతున్నారని ఫిర్యాదు చేశారు. తమకు ఇద్దరు కొడుకులు, ఆరుగురు కూతుళ్ళు ఉండగా చిన్న కుమారుడు చనిపోయాడని అందరిని పెద్ద చేసి పెండ్లిలు చేశానన్నారు. తన పేరు మీద ఉన్న భూమిని కుమారుడు రాములు పేరు మీద చేశానన్నారు. మానసిక వికలాంగురాలైన నా కూతురుపై రెండు ఎకరాలు, తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించాను. ఇప్పుడు ఆ పొలం కూడా నాకు కావాలని పెద్ద కుమారుడు రాములు ఇప్పుడు వృద్ధులు కావడంతో తమ పని తాను చేసుకునే పరిస్థితుల్లో తాము లేమని.. తమకు ఇద్దరికీ అన్నం పెట్టడం లేదని, గ్రామంలో ఎవరు చెప్పినా పట్టించుకోవడం లేదని మాకు న్యాయం చేయాలని వారు కోరారు. కుమారుడు కోడలు పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ తెలిపారు.

## ముఖ్యమంత్రి యోగిని కలిసిన జిహెచ్ఎంసి కార్పొరేటర్లు

**హబ్సిగూడ, సెప్టెంబర్ 23(నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు స్టడీ టూర్‌లో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను సోమవారం వారి కార్యాలయంలో మర్యాదపూకంగా కలిశారు. ఈ సందర్భంగా యోగి ఆదిత్యనాథ్ లక్నో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్లకు వివరించారు. కార్పొరేటర్లకు సాదరంగా ఆహ్వానం పలికిన ముఖ్యమంత్రి అందరిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మేయర్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం లడ్డూలో చికెన్ ఎముకలు..!

- భక్తుల ఫిర్యాదుపై కేసు నమోదు చేసినా ఇంతవరకు చర్యలు ఏవి..?
- జగన్ నీ మతం, కులం ఏదో చెప్పండి
- టీటీడీని అపవిత్రం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి
- కేంద్రం జోక్యం చేసుకొని హిందూ దేవాలయాలను రక్షించాలి
- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి



**కర్నూలు, సెప్టెంబర్23 (నిఘా న్యూస్):** ప్రపంచంలోనే తిరుమల తిరుపతి దేవస్థానంకు ఎంతో విశిష్టత, ప్రత్యేక ఉందని, వాటిని వై ఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్ పాలనలోనే అపవిత్రం, విధ్వంసం చేస్తూ హిందూ సమాజానికి ద్రోహం చేశారని, కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని టీటీడీ ఆలయ పవిత్రతను కాపాడి, ఆస్తులకు రక్షణ కల్పించాలని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు పాత కంట్రోల్ రూమ్ సమీపంలోని బైరెడ్డి కాంప్లెక్స్ లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ఏ మతమో, కులమో చెప్పాలని డిమాండ్ చేశారు. మతం మార్చుకున్న, నాస్తికులు భూమన కరుణాకర్ రెడ్డి, వై వి సుబ్బారెడ్డిలను టీటీడీ బోర్డు చైర్మన్లుగా చేయడమే పరోక్షంగా హిందూ సమాజంపై దాడిగా బైరెడ్డి అన్నారు. గత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఏడు కొండల వేంకటేశ్వర స్వామి కి చెందిన ఏడు కొండలను ధ్వంసం చేసేందుకు ఏడు కాదు ఐదు కొండలే అని ఏకంగా ప్రభుత్వం జీవో తెస్తే ఆనాడు హిందూ సమాజం తీవ్ర ఆందోళన చెందిందని, ఆ జీవో రద్దు కోసం తన నాయకత్వంలో తిరుపతిలోనే పెద్ద ఎత్తున ఆందోళన చేయగా టీడీపీ అధినేత చంద్రబాబు తమ నిరసనకు మద్దతు ఇవ్వడం, ఆ జీవో రద్దు అయ్యేలా హిందూ సమాజం ఆందోళన చేసిన విషయం గుర్తు చేశారు. హిందువుల ఇంటి దేవుడు తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి అని, టీటీడీ లడ్డును ఎంతో పవిత్రంగా భావించి స్వామి దర్శనం అనంతరం ఇంట్లో పూజ చేసి నలుగురికి పంచడం హిందువుల ఆచారం అన్నారు. ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి లడ్డును కల్తీ చేసి, గొడ్డు, చేపల కొవ్వు కల్పి అపవిత్రం చేసి ప్రపంచంలోని హిందువుల మనోభావాలను జగన్ దెబ్బతీశారని బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఎంతో ముందు చూపుతో టీటీడీ లడ్డులో కల్తీని సాక్ష్యంతో నిరూపించి ప్రజల ముందు ఉంచారని, మరో మారు ఇలాంటి తప్పు జరగకూడదు అన్న చంద్రబాబు నిర్ణయం అభినందనీయం అన్నారు. గత జగన్ వైసీపీ పాలనలో కూడా అదే ఒరవడి కొనసాగిస్తూ, ఏ ఇతర మతస్థుల ప్రార్థనాలయాల జోలికి పోకుండా కేవలం హిందూ దేవాలయాల ధ్వంసం, అపవిత్ర కార్యక్రమాలు జరిగాయని, హిందూ దేవాలయ ఆస్తులపై దాడులు పెరిగాయని, అన్యమతస్థులు హిందూ ఆలయాలను అపవిత్రం చేస్తున్నా వైసీపీ పాలనలో అడ్డుకోలేదని బైరెడ్డి ఆరోపించారు. జగన్ పాలనతో ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీశైలం లడ్డు ప్రసాదంలో చికెన్ ఎముకలు గుర్తించిన భక్తులు అధికారులకు ఫిర్యాదు చేస్తే ఇంతవరకు చర్యలు లేవని బైరెడ్డి గుర్తు చేశారు. ప్రత్యక్షంగా పరోక్షంగా హిందూ సమాజం చెడు కోరుకునే జగన్ కు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా హిందూ సమాజం తమ ఆలయాల పవిత్రత, ఆస్తుల రక్షణకు ముందుకు రావాలని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఆర్ఆర్ఆర్ కోసం భూసేకరణ నోటిఫికేషన్

- మండల పరిధిలో 436.20 ఎకరాలు భూ సేకరణ చేస్తున్న రెవెన్యూ అధికారులు
- తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి



**తూప్రాన్, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలంలో ఆర్ ఆర్ రోడ్డుకు 436.20ఎకరాల భూ సేకరణ చేయుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు గెజిట్ విడుదలైనట్లు తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి తెలిపారు. భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం కోరిన మేరకు హైదరాబాద్ నగరం చుట్టూ ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణం చేయుటకు నిర్ణయించి కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో గల జాతీయ రహదారుల నిర్మాణం ప్రాధికారిక సంస్థ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ నగరానికి ఉత్తర భాగమున సుమారు 158 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయుటకు సంగారెడ్డి నుండి చౌటుప్పల్ వరకు గల రహదారిలో తూప్రాన్ డివిజన్ పరిధిలో గల తూప్రాన్ మండలంలోని వట్టూర్ 32పాయింటు 37ఎకరాలు నాగులపల్లి 116.20ఎకరాలు ఇస్లాంపూర్ 100ఎకరాలు దాతర్ పల్లి 1.30ఎకరాలు, గుండ్రెడ్డిపల్లి 57.30 ఎకరాలు కిష్టాపూర్ జీరో పాయింట్ 13ఎకరాలు వెంకటాయపల్లి 42.30ఎకరాలు, నర్సంపల్లి 73.28 గ్రామాల పరిధిలో గల హెక్టార్ల 1376 నుండి 616 బ్రాకెట్ 436.20 ఎకరాల భూ సేకరణకై 2 సెప్టెంబర్ 2022 కేంద్ర ప్రభుత్వం 3. సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినట్లుగా తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు. గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగానే సుమారుగా తూప్రాన్ మండల వ్యాప్తంగా 133.42 హెక్టార్లు అనగా 329.54 ఎకరాల భూమికి భారత ప్రభుత్వం తరఫున నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా గెజిట్ నోటిఫికేషన్ జారీచేశారు. దీని ప్రకారం భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వము సంప్రదింపులు జరిపి మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహార పరిహారాన్ని నిర్ధారణ చేసిన తర్వాత రైతులకు నష్టపరిహార చెల్లింపులు జరుగు తాయన్నారు. ఆతర్వాత 38.04హెక్టార్లు అనగా 93.95ఎకరాలు అదే రేటు ప్రకారము చెల్లింపులు జరుగుతాయి అన్నారు. ఈ ప్రక్రియ జరుగుటకు రెండు లేదా మూడు నెలల సమయం పడుతుందన్నారు. మిగిలిన 6.716 హెక్టార్లు అనగా 16.58 ఎకరాలలో 3.8 సార్లు అనగా 9.38 ఎకరాల భూమికి అదనపు 3. ఈ ప్రకటన విషయంపై పిడి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా బిఐయు గజ్వేల్ కు ప్రతిపాదనలు పంపమన్నారు. మిగిలిన భూమి 2.9 హెక్టార్లు అనగా 7.163 ఎకరాలు ఏజెన్సీ ద్వారా సర్వే చేసి తర్వాత భూసేకరణ చేస్తామని తెలిపారు.

## టీటీడీ చైర్మన్ గా... అన్య మతస్తులను నియమించిన జగన్

**బిజెపి కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



**షాద్‌నగర్, సెప్టెంబర్ 23(నిఘా న్యూస్):** తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామీ ప్రసాదమైన లడ్డు తయారిలో కల్తీ నెయ్యి వాడకం వ్యవహారం ఎంతో నీచమైన చర్య అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. కలియుగ దైవం అయిన శ్రీ వెంకటేశ్వర స్వామీ లడ్డు తయారీ అంశం పై సోమవారం మాట్లాడారు. గతంలోనే భారతీయ జనతా పార్టీ ఎన్నో వేదికలపై తిరుమలలో అన్యమతస్తుల నియామకాలు వద్దని చెబితే వినలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అన్య మతస్థుల వారిని తిరుమలలో చైర్మన్‌గా ఉద్యోగస్థులుగా నియమించొద్దని పేర్కొనడం జరిగిందన్నారు. బిజెపి జాతీయ నాయకత్వానికి కూడా విషయం వెల్లడం జరిగింది. కాబట్టి ఎవ్వరిని కూడా విడిచి పెట్టె ప్రసక్తే లేదని అన్నారు. తప్పు చేసిన వాడు శిక్ష అనుభవించక తప్పదని అన్నారు. స్వామీ వారికి అపచారం జరిగిందని దేశవ్యాప్తంగా అన్ని దేవాలయాలలో శుద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇకనైన రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా జాగ్రత్తపడాలని కోరారు.

## చంద్రబాబు నాలుకలు శుద్ధి చేయాలి

**నేను తప్పు చేస్తే సర్వనాశనం అయిపోతాను ప్రమాణం చేసిన మాజీ టీటీడీ చైర్మన్ భూమన**



**తిరుపతి, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** లడ్డు ప్రసాదాలపై అబాండం మోపడం ద్వారా రాజకీయ ప్రాబల్యం పెరుగుతుందని కుట్ర చేశారు. నెయ్యి బదులు జంతు కొవ్వు వాడారు అని నిందను మోపారు, బలమైన విష ప్రయోగం చేశారు. వాస్తవాలు భిన్నంగా ఉన్నాయి. మీ ఆరోపణలు నిజము అయితే మేము నాశనం అయిపోతాను అని స్వామి పుష్కరిణిలో ప్రమాణం చేశాను. నీటితో, నిప్పుతో ఏ తప్పు చేయలేదు అని ప్రమాణం చేశాను. నేను రాజకీయాలు ప్రసంగం చేస్తున్నానని నన్ను అఖిలాండం నుంచి నన్ను లాగి పంపించేశారు. చంద్రబాబు భయాన్ని తెలియజేస్తుంది. అలిపిరి వద్ద నుంచి కూడా పోలీసులు తప్పు చేయకుండా నింద మోపితే అంగీకరించేది లేదు. సిబిఐ విచారణ చేయాలని మా అధినేత కోరారు. మేము అదే డిమాండ్ చేస్తున్నాం. ప్రపంచంలో ఎవరైనా నీచాతి నీచుడు చేయని విధంగా మీరు నిందను మోపారు. మీ సిట్ ఏ విచారణ ఏమీ వెలికి తీస్తుందో ప్రజలకు తెలియిందా. సుప్రీం కోర్టు సిటింగ్ జడ్జి తో విచారణ జరిపించండి. మీ పాలనలోనే ఏఆర్ సంస్థ నెయ్యి ట్యాంకర్ పంపించారు. పవిత్రోత్సవాలు ఆగస్టు నెలలో నిర్వహిస్తే మళ్ళీ శాంతి హోమం నిర్వహించారు. సెంటిమెంట్ ఉపయోగించి జనాన్ని నమ్మించే ప్రయత్నం చేసారు. శుద్ధి చేయాల్సింది చంద్రబాబు నాలుకను శుద్ధి చేయాలను భూమన పేర్కొన్నారు.

# నగర సమస్యలపై సమన్వయ సమావేశం

**జిహెచ్ఎంసి హైడ్రా పోలీసు ఉన్నతాధికారుల సమీక్ష**



**హైదరాబాద్, సెప్టెంబర్ 23(నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్, ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జిహెచ్ఎంసి కమిషనర్ అమ్రపాలి కాట, హైడ్రా కమిషనర్ ఎవి.రంగనాథ్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫారాజ్ అహ్మద్, సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మహంతి, రాచకొండ పోలీసు కమిషనర్ జి.సుధీర్ బాబులు పాల్గొన్నారు. ప్రస్తుత పరిస్థితులను ఎదురుకోవడానికి సమన్వయ సమావేశాన్ని అధికారులతో నిర్వహించి సమస్యలకు పరిష్కారాలపై, దీర్ఘకాలిక ప్రణాళికలపై ట్రై-పోలీస్ కమిషనరేట్లు, జిహెచ్ఎంసి, ఇతర విభాగాల ట్రాఫిక్ కమిషనర్‌తో కూడిన ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయడంపై చర్చించారు. ఐటీ కంపెనీలతో అనుసంధానం చేయడం, ప్రధాన నీటి వనరులలో నీటి మట్టాలను పర్యవేక్షించడం, నిర్వహించడం, సాంకేతికతను పెంచడం, ఉమ్మడి కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌పై సంయుక్త వర్క్‌షాప్ నిర్వహించడంపై కూడా సమావేశం లో చర్చించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారుల నుండి చురుకైన, సమిష్టి ప్రతిస్పందన, సరైన ట్రాఫిక్ మళ్లింపులు, వాతావరణమునకు సంబంధించిన ప్రజలకు సూచన నోటిఫికేషన్‌లు,ట్రాఫిక్ సలహాలను మరింత త్వరగా ప్రసారం చేయడం, నీటి ప్రవాహాన్ని మెరుగుపరచడానికి అవసరమైన ఇంజనీరింగ్ మార్పులు వంటి కీలకమైన జంక్షన్‌ల వద్ద అవసరమైన తక్షణ చర్యలపై చర్చించారు. ఈ సమావేశానికి హైదరాబాదు సిటీ అదనపు కమిషనర్లు విక్రమ్ సింగ్ మాన్,పి.విశ్వ ప్రసాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్లు, హైదరాబాదు,సైబరాబాదు, రాచకొండ ట్రాఫిక్, జోనల్ డిసిపిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లోకేష్ గారు... హామీని అమలు చేయండి

- 6,100 కానిస్టేబుల్ నోటిఫికేషన్ భర్తీ ప్రక్రియను ప్రారంభించండి
- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న డిమాండ్






**శ్రీకాకుళం, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** గత రెండేళ్లు క్రితం వచ్చిన 6,100పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ ఇప్పటివరకు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటని, వెంటనే భర్తీకి ప్రక్రియను పూర్తిచేసి, దేహదారుఢ్య పరీక్షలు, మెయిన్స్ రాత పరీక్షలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రామన్న డిమాండ్ చేశారు. సోమవారం శ్రీకాకుళం పట్టణంలోని గాంధీ పార్కు నుంచి జిల్లా పరిషత్ వరకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన 6,100 పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్‌లో 95,208 మంది పోలీస్ అభ్యర్థులు ప్రాథమిక రాత పరీక్ష వ్రాసి అర్హత సాధించి వున్నారని. వీరికి తర్వాత జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షలు, మెయిన్స్ రాత పరీక్షలు ఇప్పటి వరకు నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఏదైతే హోంగార్డులకు రిజర్వేషన్లు,సివిల్ 8నుండి 15శాతం ఎపియస్పి 15 నుండి 25 శాతం పెంచడం వలన నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. హోం గార్డులు తమ పోస్టులు తమకే కావాలని హైకోర్టుకు వెళ్ళగా వారికి అనుకూలంగా కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని దీనివలన ఇంతకు ముందు పాత రిక్రూట్మెంట్లలో ఏదైతే స్పెషల్ రిజర్వేషన్లకు కేటాయించిన పోస్టులలో అర్హత సాధించిన వారికి ఇచ్చి, మిగిలిన పోస్టులను జనరల్ అభ్యర్థుల చేత భర్తీ చేసి న్యాయం చేసేవారని అన్నారు. ఈ తీర్పు వలన అది సాధ్యం కాదని,గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లో హోంగార్డులకు రిజర్వేషన్లు పెంచడం వలన జనరల్ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. హైకోర్టులో హోంగార్డులకు అనుకూలంగా వచ్చిన తీర్పుపై రిక్రూట్మెంట్ బోర్డు జనరల్ అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని భావించి మార్కులతో సంబంధం లేకుండా తీసుకోవాలని ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో కేసు నెంబర్ 18341/2023కేసును అప్పీల్ చేయడం జరిగింది. దాదాపు 4వాయిదాలు జరిగినప్పటికీ ఈ కేసు గురించి గత ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో రెండేళ్లు కాలయాపన జరిగి పోలీస్ అభ్యర్థులు పూర్తిగా నష్టపోయారని, ప్రస్తుత ప్రభుత్వం వస్తే అయినా న్యాయం జరుగుతుందని నిరుద్యోగులు భావించి అభ్యర్థులందరూ కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే, గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరిస్తూ ఈ ప్రభుత్వం కూడా కేసు విచారణకు హాజరు కాకుండా నయవంచన చేస్తోందని తెలిపారు. పెంచిన హోంగార్డు రిజర్వేషన్లను తగ్గించి, కేసును సత్వరమే పూర్తి చేసి లేదా స్టే అయినా తీసుకొని ఈ కానిస్టేబుల్ నోటిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని డి మాండ్ చేసారు. ప్రస్తుత మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు 'యువగళం' పాదయాత్రలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యను ఆరు నెలలలోగా పూర్తి చేస్తామని విజయనగరం బహిరంగ సభలో హామీ ఇచ్చిన విదంగా వెంటనే పూర్తి చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు ఎస్. శ్రవణ్ కుమార్, మౌనిక, గణేష్, చంటి, ఎస్ఎఫ్ఐ జిల్లా హరిష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు బాబును ఆహ్వానించిన టిటిడి

**అక్టోబరు 4 నుంచి 12వరకు దసరా బ్రహ్మోత్సవాలు ఉండవల్లిలోని సీఎం నివాసానికి వచ్చిన టీటీడీ అర్చకులు సీఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందజేత**



**తిరుమల, సెప్టెంబర్ 23 (నిఘా న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవంగా వెలుగొందుతున్న తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబరు 4వ తేదీ నుంచి12వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు, అర్చకులు నేడు అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానించారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి వచ్చిన టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరి సీఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా అర్చకులు,వేదపండితులు చంద్రబాబుకు వేదాశీర్వచనం ఇచ్చి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులకు, అర్చకులకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com